RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 09 మంగళవారం, ఏప్రిల్ 15, 2025, పేజీలు - 8 వెల : 3/-




## గిగ్ వర్కర్లకు గుడ్ న్యూస్

### భద్రత బిల్లు రూపకల్పనకు రేవంత్ ఆదేశం



**హైదరాబాద్ :** హైదరాబాద్ గిగ్ వర్కర్లకు భద్రత కల్పించడానికి ఉద్దేశించిన బిల్లు ముసాయిదాను వెంటనే ప్రజాభిప్రాయానికి అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే సలహాలు, సూచనలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని తుది ముసాయి దాను రూపొందించాలని సూచించారు. గిగ్ వర్కర్లకు భద్రత కల్పించేలా ఈ బిల్లును తయారు చేయాలని అధికారులకు సూచించారు. గిగ్ వర్కర్ల భద్రతపై నేడు ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. వాళ్లకి బీమా, ఇతర హక్కులు కల్పించేలా బిల్లు ఉండాలని అన్నారు. బిల్లు ముసాయిదాను ఆన్‌లైన్‌లో పెట్టి ప్రజాభిప్రాయాన్ని సేకరించాలని ఆదేశించారు.ప్రజల నుంచి సలహాలు, సూచనలు తీసుకొని వాటిని పరిశీలించి తుది ముసాయిదాను రూపొందించాలన్నారు. గిగ్ వర్కర్ల చట్టంలో కార్మికుల భద్రతకు సంబంధించి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఏప్రిల్ 25 నాటికి బిల్లు తుది ముసాయిదా సిద్ధం చేయాలన్నారు. మే డే రోజునే చట్టం అమల్లోకి తీసుకొచ్చేలా ఏర్పాట్లు చేయాలని కార్మికశాఖ ఉన్నాతాధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు జారీ చేశారు.

## పర్యావరణ విధ్వంసంలో తెలంగాణ సర్కార్

# బిజీబిజీ ప్రధాని మోడీ

**హైదరాబాద్ :** హిస్సార్ తెలంగాణలో ప్రకృతి విధ్వంసం కొనసా గుతున్నదని, మూగ జీవాలను చంపేస్తున్నారని ప్రధాని మోడీ ఆవేదన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా శేర్లింగంపల్లిలోని 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూములను జెసిపిలతో ధ్వంసం చేయడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. తెలంగాణలో ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రా ణులను చంపుతున్నారని ఆరోపి ంచారు. అడ వులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ బిజీగా ఉందని ఘాటు కామె ంట్స్ చేశారు. తాము పర్యావ రణాన్ని కాపా డుతుంటే.. వాళ్లు అటవీ సంపదను సర్వనాశనం చేస్తున్నారని మండిపడ్డారు.



గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ నాయకులు మోసం చేశారని విమర్శించారు .కాగా, తెలంగాణలో ఇప్పటికే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. 400 ఎకరాల భూమి తెలంగాణ ప్రభుత్వానికి చెంది నదని టీజీఐఐసీ ఇటీవల ప్రకటన విడుదల చేయ డంతో దుమారం రేగింది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభు త్వాన్ని విమర్శిస్తూ ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేశాయి. పచ్చని భూములపై బుల్డో జర్లు పంపి చెట్లను విధ్వంసం చేసి వణ్యప్రా ణుల కు నిలువ నీడ లేకుండా చేస్తున్నారనంటూ సర్కారుపై తీవ్రంగా మండిపడ్డాయి.

## ఎవడు అడ్డు వచ్చినా సామాజిక సంస్కరణలు

# ఆపేది లేదు డ్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ఆదిలాబాద్ :** రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలే ఊపిరిగా రాష్ట్రంలో ఆర్థిక, సామాజిక సంస్కరణలతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందని, ఎవడు అడ్డువచ్చినా ఆగే ప్రసక్తే లేదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరి ంచుకొని మంచిర్యాలలో నిర్వహించిన సభలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ ఆర్థిక అసమానతలతో రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేసిన కుహనా రాజకీయ పార్టీలు ఇప్పుడు ఆర్థిక రాజకీయ అరాచకత్వాలతో సంక్షోభం సృష్టించేందుకు పన్నాగం పన్నాయని అన్నారు.దేశంలో భూసం స్కరణలతో పేద వర్గాలకు వెలుగులు నింపిన కాంగ్రెస్ పార్టీ



రాష్ట్రంలోనూ లోపాలను సవరించి పేద రైతులను ఆదుకునేందు కు కార్యాచరణ రూపొందించామన్నారు. అట్టడుగు వర్గాల ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు సామాజిక న్యాయం అందించాలని లక్ష్యం తోనే కులగణన చేపట్టి దేశానికి రోల్ మోడల్ గా నిల్చామని భట్టి విక్రమార్క అన్నారు. రాహుల్ గాంధీ పిలుపుమేరకు సామాజిక పరివర్తన కార్యక్రమంలో భాగంగా జై బాపూ, జై భీమ్, జై సంవి ధాన్ నినాదంతో కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్మించి గ్రావిటీ ద్వారా బీడు భూములకు సాగునీరు అందించడమే తమ ధ్యేయమని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాణహిత డిజైనింగ్ మార్చి లక్ష కోట్లు వెచ్చించి కాళేశ్వరం ప్రాజెక్ట నిర్మించిందని, అది కుంగిపోవడానికి సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం అన్నారు.

## ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల.. ఇకపై ఉద్యోగాల్లో



**హైదరాబాద్, ఏప్రిల్ 14:** తెలంగాణలోఎస్సీ వర్గీకరణ జీవో విడుదలైంది. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరి ంచుకుని సర్కార్ ఈ జీవోను విడుదల చేసింది. ఈనెల 8న దీనికి సంబం ధించిన బిల్లును గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు సర్కార్ పంపించగా.. అందుకు గవర్నర్ ఆమోదం తెలిపారు. దీంతో ఇప్పటి వరకు ఒకే విధంగా అమలైన రిజర్వేషన్లు ఇకపై వర్గీకరణ ప్రకారం అందించనున్నారు. ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ భాషల్లో కూడా అధికారులు గెజిట్ విడుదల చేశారు. రాష్ట్రంలో మొత్తం 59 ఉప కులాలను మూడు గ్రూపులకు విభజించారు. గ్రూప్ ఏలో 15 ఉపకులాలకు ఒక శాతం రిజర్వేషన్లు కేటాయించారు. గ్రూప్ బీలో 18 ఉప కులాలకు 9 శాతం, గ్రూప్ సీలో 26 ఉప కులాలకు ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించారు. ఎస్సీ వర్గీకరణ అమలు అయిన నేపథ్యంలో ఇకపై ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీలను ఈ గ్రూపుల ప్రాధాన్యత ఆధారంగా భర్తీ చేయనున్నారు.ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఈరోజు నుంచి ఎస్సీ వర్గీకరణ అమలులోకి వస్తుందని తెలిపారు.

## ప్రియాంక గాంధీకి పదోన్నతి.. కాంగ్రెస్ కసరత్తు



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ పార్టీ పెద్దఎత్తున సంస్థాగత మార్పులకు సిద్ధమవుతోంది. అహ్మదాబాద్‌లో ఇటీవల ముగిసిన సీడబ్ల్యూసీ సమావేశం, ఏఐసీసీ ప్లీనరీలో ఈ మేరకు చాలా స్పష్టమైన సందేశాలు ఇచ్చింది. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ కీలక మార్పులకు కసరత్తు చేస్తోంది. పార్టీ కోసం పనిచేసే వాళ్లు ఉండొచ్చు, ఇష్టం లేని వాళ్లు రిటైర్ కావచ్చు..అంటూ మల్లికార్జున్ ఖర్గే అహ్మదాబాద్ ప్లీనరీలో స్పష్టమైన హెచ్చరికలు సైతం చేశారు. పార్టీ సంస్థాగత మార్పుల్లో భాగంగా కాంగ్రెస్ వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా ఎలాంటి కీలక పాత్ర అప్పగించనున్నారనే దానిపై ప్రస్తుతం చర్చ జరుగుతోంది. దీనిపై పార్టీ త్వరలోనే కీలక నిర్ణయం తీసుకోనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే పార్టీ అంతర్గత చర్యల్లో దీనిపై ప్రధానంగా చర్చ జరుగుతోందని, పార్టీ ఉపాధ్యక్ష పదవికి ప్రియాంకను ప్రమోట్ చేసే అవకాశాలున్నాయని విశ్వసనీయ వర్గాల సమాచారం.ప్రియాంక గాంధీ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్నప్పటికీ నిర్దిష్ట బాధ్యతలు లేవు. అయితే ఇటీవల జిల్లా అధ్యక్షులకు పార్టీలో కీలక పాత్ర ఉంటుందని ఖర్గే ప్రకటించారు.

## నేటి నుంచి తెలంగాణలో

# అమలు కానున్న ఎస్సీ వర్గీకరణ..

**హైదరాబాద్ :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక ఘట్టానికి శ్రీకారం చుట్టింది. నేటి నుంచి రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయనుంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు, నిబంధనలు జారీ చేయనుంది. అంతే కాకుండా ఈరోజును వర్గీకరణ అమలు తేదీగా పేర్కొంటూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వనుంది. ఉత్తర్వుల తొలికాపీని సీఎం రేవంత్‌రెడ్డికి అందజే ాలని ఎస్సీ వర్గీకరణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం తుది సమావేశంలో నిర్ణయించింది.సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దశాబ్దాల నాటి డిమాండ్ నెరవేర్చిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో 2026 జనాభా లెక్కలు అందుబాటులోకి వచ్చిన తరువాత ఎస్సీ రిజర్వేషన్లు పెంచే విషయాన్ని పరిశీలిస్తామని చెప్పారు. ప్రస్తుతం 2011 జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీలకు 15 శాతం



రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయని వెల్లడించారు. ఎస్సీ వర్గీకరణలో క్రీమీలేయర్ ప్రవేశపెట్టాలన్న కమిషన్ సిఫార్సును ప్రభుత్వం తిరస్కరించిందని ఉత్తమ్ తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు తరువాత ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందని చెప్పుకొచ్చారు.గతేడాది ఆగస్టు 1న సుప్రీంకోర్టు తీర్పు తరువాత అక్టోబరులో ప్రభుత్వం జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ నియమించింది. జనాభా, అక్షరాస్యత, ఉన్నత విద్య ప్రవేశాలు, ఉపాధి సహా పలు అంశాలపై కమిషన్ లోతైన విశ్లేషణ నిర్వహించి 199 పేజీల నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. ఇందులో 59 కులాలపై వివరణాత్మక చర్చను పొందుపరిచింది. బహిరంగ విచారణలు, ప్రజల నుంచి వచ్చిన 4,750 విజ్ఞప్తులతో పాటు కార్యాలయానికి ఆఫ్‌లైన్, ఆన్‌లైన్లో వచ్చిన 8,681 వినతులను కమిషన్ పరిశీలిం చింది. మొత్తం 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా వర్గీకరి ంచింది.ఇక ఈ వర్గీకరణ విధానంలో గ్రూప్-1లో అత్యంత వెనుకబడిన కులాలు.. గ్రూప్-2లో మధ్యస్థ స్థితిలో ఉన్న లబ్ధిపొందిన కులాలు.. గ్రూప్-3లో మెరుగైన ప్రయోజనాలు పొందిన కులాలు ఉండనున్నాయి.

## ఎపి అభివృద్ధికి ప్రవాసాంధ్రులు

# సహకరించాలి చంద్రబాబు

**గుంటూరు:** చరిత్రలో ఎప్పుడూ లేని సంక్షేమ పథకాలను ఏపీలో అందిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. గత వైసీపీ పాలకులు అమరావతిని ఎడారి అన్నారని మండిపడ్డారు. రాజధానిని ధ్వంసం చేసి పైశాచిక ఆనందం పొందారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రాకతో ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని సీఎం చంద్రబాబు తెలిపారు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా, గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గం పొన్నెకల్లులో నేడు జరిగిన కార్యక్రమంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళు లు అర్పించారు . అనంతరం పొన్నెకల్లు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ, ప్రపంచంలోని చాలా దేశాల్లో తెలుగు వారు ఉన్నారని అన్నారు. చాలా చోట్ల అత్యధిక సంపాదన తెలుగు వారిదేనని సీఎం



చంద్రబాబు చెప్పారు.ప్రవాసాంధ్రులు రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని అన్నారు. మార్గదర్శి బంగారు కుటుంబంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో మన దేశంలో మౌలిక వసతులు చాలా వచ్చాయన్నారు. అందుకే ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం ద్వారా పేదరిక నిర్మూలన కోసం పీ4 తెచ్చామని గుర్తుచేశారు. ప్రైవేటు భాగస్వామ్యంతో పేదల జీవితాలు మార్చడం కోసం పని చేస్తున్నామని అన్నారు. పొన్నెకల్లు గ్రామంలో ఇంకా 300 మందికి ఇంకా మరుగుదొడ్లు లేవని తెలిపారు. ఆరు నెలల్లో వారందరికి మరుగుదొడ్లను తమ ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. పొన్నెకల్లు గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని అన్నారు. 24 ఇళ్లల్లో ఇంకా విద్యుత్ సౌకర్యం లేదని.. ఆ ఇళ్లల్లో వెంటనే సోలార్ విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.గత ఐదేళ్లు వైసీపీ పాలనలో భయానక పరిస్థితులు ఉన్నాయని ఆరోపించారు. గత ఎన్నికల్లో 94 శాతం అభ్యర్థులు గెలిచారని గుర్తుచేశారు.

## కేసీఆర్ ప్రభుత్వంలోనే కుర్మలకు గౌరవం హరీశ్‌రావు



**హైదరాబాద్ :** కుర్మ జాతిని గౌరవించింది కేసీఆర్ ప్రభుత్వమే అని మాజీ మంత్రి, సిద్ధిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా తెల్లా పూర్ మునిసిపాలిటీ పరిధిలోని తెల్లాపూర్ గ్రామంలో ఉన్న బీరప్ప స్వామి దేవాల యంలో జరుగుతున్న జాతర మహో త్సవానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మల్లన్న దేవున్ని కుల దైవంగా భావించే కుర్మలకే కొమురవెల్లి మల్లన్న దేవాలయ చైర్మన్ పదవి కేటాయించామని గుర్తుచేశారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టుతో మల్లన్న దేవుని పేరును చరిత్ర పుటల్లో నిలిపామని హరీశ్‌రావు గుర్తుచేశారు. మల్లన్న సాగర్, కాళేశ్వరం నుంచి ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించి కరువులేకుండా తెలంగాణను సుభిక్షంగా పాలించిన ఘనత కేసీఆర్‌దే అని అన్నారు. మల్లన్నకు 10 ఏళ్లు పట్టువస్త్రాలు సమర్పించే అవకాశం తనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.

# వరంగల్లో జరిగే బహిరంగ సభకు దుబ్బాక నియోజకవర్గం నుండి బారిగా తరలి వెళ్లాలి

**బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఎన్ వై యాదవ్**



**అక్బర్ పేట భూంపల్లి. ఏప్రిల్ 14 (వాస్తవ తెలంగాణ దినపత్రిక) :**ఈ నెల 27 తేదిన వరంగల్లో జరగబోయే బీఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ బారి భహిరంగ సభకు దుబ్బాక నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఎన్ వై యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలు తెలంగాణ ఉద్యమంలో ఏ రకంగా అయితే కెసిఆర్ పిలుపునిచ్చిన ఆనాటి తెలంగాణ రాష్ట్రం కోసం పనిచేశారో దుబ్బాక నియోజకవర్గం పార్టీ కార్యకర్తలు ప్రజలు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత కూడా 10 సంవత్సరాలు కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ బంగారు తెలంగాణ నిర్మాణం కోసం ఈ దుబ్బాక నియోజకవర్గం ప్రజలు అనేక కార్యక్రమాలలో పాల్గొనడం జరిగిందని. అదేవిధంగా కెసిఆర్ ఏ పిలుపునిచ్చిన ముందుండి తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడిన పురిటిగడ్డ దుబ్బాక అలాంటి దుబ్బాక నియోజకవర్గం నుండి సుమారు 15 వేల మందికి పైగా వరంగల్ బహిరంగ సభకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఏది ఏమైనా మరోసారి ఈ రాష్ట్రానికి శ్రీరామరక్ష కేసీఆర్ ప్రభుత్వం కచ్చితంగా రాబోయే రోజుల్లో తెలంగాణలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని దీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యత చేపడతారని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం తద్యమన్నారు

# డైట్ సెట్ కు సిద్ధమవుతున్న విద్యార్థికి మైత్రి ఫౌండేషన్ మద్దతు



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** జిన్నారం మండల కేంద్రానికి చెందిన అతినారం దేవిక ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసిన తరువాత డైట్ సెట్కు సిద్ధమవ్వాలనే లక్ష్యంతో ముందడుగు వేసింది. ఈ నేపధ్యంలో ఆమె మైత్రి ఫౌండేషన్ చైర్మన్ ఉదయకుమార్ను సంప్రదించింది. విద్య అభ్యాసంలో ఉన్నతస్థాయి లో ప్రగతి సాధించాలనే అభిలాషను గమనించిన చైర్మన్ చెన్నంశెట్టి ఉదయకుమార్, మైత్రి ఫౌండేషన్ తరపున దేవికకు డైట్ సెట్ మరియు ఎన్డీఏ యన్ఏ పరీక్షలకు అవసరమైన పుస్తకాల మెటీరియల్ను అందజేశారు. విద్యార్థుల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని మైత్రి ఫౌండేషన్ చేస్తున్న సేవ కార్యక్రమాలను పలువురు ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమం లో మైత్రి ఫౌండేషన్ సభ్యులు చెన్నంశెట్టి మౌనిక, మహంకాళి నవీన్ సాగర్, ఆకుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కు ఘన నివాళ్లు అర్పించిన బేడబుడగజంగాలు



**నర్సాపూర్, వాస్తవ తెలంగాణ:** అపర మేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం నర్సాపూర్ పట్టణంలో బేడ బుడగజంగాలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం రాసి ఉండకపోతే ఈరోజు భారత సమాజం స్వేచ్ఛ వాయువు పీల్చేవారు కాదన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి గా అంబేద్కర్ మెలిగారన్నారు. ప్రపంచ మేధావులలో మొదటి స్థానం అంబేద్కర్ కు దక్కిందన్నారు. అంబేద్కర్ కు 35 డాక్టరేట్ బిరుదులు ప్రకటించబడ్డాయని, ఇప్పటివరకు అన్ని బిరుదులు సాధించిన మేధావి మరొకరు లేరన్నారు. నేటి సమాజం అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చిత్తారి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నూనె శ్రీను, కోశాధికారి చిత్తారి రాజు,సహయ కోశాదికారి సంకు సాయిలు,కార్యదర్శులు చిత్తారి నరేష్, నంకు గండయ్య, సంకు నగేష్, తూర్పటి నగేష్, నునే ఎల్లయ్య, సంకు నాగేష్, కడమించి రవి,చిత్తారి నందు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి అంజి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**భారత రాజ్యంగ నిర్మాత,బడుగు బలహీనర్గాల ఆశాజ్యోతి,నవభారత నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని.**



**అర్సీపూర్,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షు రాలు గోదావరి అంజి రెడ్డి ఆధ్వర్యంలో రామచంద్రపురం పట్టణంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంగం అధ్యక్షులు శ్రీరామలు ఆధ్వర్యంలో పూలమాలవేసి సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ గౌడ్ మాజీ మండల అధ్యక్షులు నందా రెడ్డి. కృష్ణమూర్తి చారి. రజిని శరత్. నాగేశ్వరావు. శ్రీనివాసరావు. నారాయణరావు. రాఘవేందర్ రెడ్డి. లక్ష్మణ్ గౌడ్. ప్రవీణ్ యాదవ్. కే లక్ష్మణ్ సోసైటీ సెక్రెటరీ. రాములు యాదవ్. జి మల్లేశం. శంకర్ చౌదరి. ఎల్లారెడ్డి. కనకరాజు. యాదగిరి. కిషోర్.మహిళా సోదరీమణులు శైలజ. రాజేశ్వరి. మల్లేశ్వరి. సప్నా సింగ్. నంద కుమారి. తదితరులు పాల్గొన్నారు

# గుర్తుతెలియని వ్యక్తి చెరువు లో పడి మృతి

**గుర్తుతెలియని వ్యక్తి డి పోచంపల్లి చెరువు, గండిమైసమ్మ వద్ద మరణించడం జరిగింది**



**దుండిగల్,వాస్తవ తెలంగాణ న్యూస్:** దుండిగల్ పోలీస్ స్టేషన్: తేదీ 12.04.2025 ఉదయం సమయంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి సుమారు వయస్సు 35 -40 సంవత్సరాలు తను డి పోచంపల్లి లోని చెరువు నందు చనిపోయి బాడీ బయటకు కనిపించింది అతడు వైట్ కలర్ బనియన్ మరియు బ్లాక్ జీన్స్ ధరించాడు మరియు రెండు చేతుల మీద టాటూ లు ఉన్నాయి. అతను చమన ఛాయా రంగులో ఉన్నాడు ఎత్తు సుమారు ఐదున్నర అడుగులు ఉన్నాడు చుట్టుపక్కల వారిని అతని కోసం విచారించగా ఇటువంటి వివరాలు లభించలేదు కేసు నమోదు చేసి విచారణ జరుగుతుంది.

# వక్ఫ్ బోర్డ్ చట్టసవరణ అప్రజాస్వామికం

**డాక్టర్ బీ.ఆర్. అంబేడ్కర్ 134 వ జయంతి కార్యక్రమంలో వెల్లడించిన జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ.**



**జవహర్ నగర్,వాస్తవ తెలంగాణ న్యూస్:**డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ ద్వారా రూపొందించ భారత రాజ్యాంగాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చట్టసవరణల పేరుతో చట్టబద్ద రాజ్యాంగ ప్రజాస్వామ్య విలువలను కాలరాయడాన్ని జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ తీవ్రంగా ఖండించారు. 2025, ఏప్రిల్-14, సోమవారం రోజున స్థానిక మేడ్చల్ మల్కాజిగిరి, కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో గల దేవేందర్ నగర్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ 134 జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కమిటీ సభ్యులు సైయద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆసంస్థ కార్యదర్శి టి.కాలేషా సభ్యులనుద్దేశించి ప్రసంగించారు. గత 11 సంవత్సరాల బీజేపీ పాలనలో ముస్లింలు ఏం తినాలి, ఎలాంటి గుడ్డలు వేసుకోవాలి అనే అప్రకటిత విద్వేష, కక్ష్యాపూరితమైన విధానాలతో దాడులు, దౌర్జన్యాలకు పాల్పడ్డారని ఆరోపించారు. నేడు ఏకంగా ముస్లింల ఆర్థిక మూలాలు, వారి హక్కుల మీదనే చట్టబద్దంగానే దాడులు చేయడానికి మరియు వక్ఫ్ బోర్డు ఆస్తులపై మనువాద మతతత్వ శక్తులకు బహిరంగ దాడులు చేయడానికి ఇచ్చిన ఇలాంటి చట్టబద్ద లైసెన్స్ చర్యలు అప్రజాస్వామికం, అమానుషం అని కాలేషా పేర్కొన్నారు. డాక్టర్ అంబేద్కర్ కన్న కలలకు పూర్తి విఘాతం కలిగించే చర్యలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని విజ్ఞప్తి చేశారు. బోర్డు సభ్యుల్లోని కొంతమంది తమ అవినీతి చర్యలతో వక్ఫ్ బోర్డు ఆస్తులను కాజేస్తున్నారేనే పేరిట కేంద్రమే నేరుగా వక్ఫ్ బోర్డు ఆస్తులను తన ఆదీనంలో ఉంచుకొని, దానిపై అన్య మతస్థులకు చెందిన వారిని బోర్డు సభ్యులుగా కొనసాగించి, ఏవైనా సమస్యలు ఉంటే, ఒక జిల్లా కలెక్టర్ మాత్రమే పరిష్కరిస్తారని చెప్పడం కుట్రపూరితమైన చర్య తప్ప మరొకటి కాదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సామాన్య ముస్లిం పేద ప్రజలకు, మహిళలకు ఉపయోగపడేలా చట్ట సవరణ చేశామని నమ్మించేలా ఉన్న కట్టుకథలు, అబద్దాలు గొర్రె కసాయి వాడిని నమ్మినట్టుగా ఉన్నాయని ఎద్దేవ చేశారు. ఒక మతానికి చెందిన ఆస్తులపై, మరో మతానికి చెందిన వ్యక్తుల ప్రమేయం ఉండడం భారతదేశ సౌభ్రాతృత్వ, లౌకిక స్ఫూర్తిని దెబ్బతీయడమేనని అన్నారు. ఇప్పటికే రాష్ట్రాల హక్కులను కాలరాచిన కేంద్ర ప్రభుత్వం, కనీసం వక్ఫ్ బోర్డు పై కూడ రాష్ట్రాలకు ఎలాంటి సంభందం, హక్కులు లేకుండా చట్టం చేయడం వెనుక ముస్లిం ప్రజానీకాన్ని అన్నిరకాలుగా దెబ్బకొట్టి, బానిసలుగా మార్చాలన్న మతతత్వ పార్టీ బీజేపీ ప్రభుత్వ కుట్ర ఇంతటితో ఆగదని, అది క్రిష్టియన్, సిక్కు, జైన్ లాంటి ఇతర మైనారిటీ మతాలకు చెందిన ఆస్తులను కూడ కొల్లగొట్టి, ఒకేమతం, ఒకే జెండా, ఒకేదేశం అనే సంఘ్ పరివారులు ఆశించిన మనువాద రాజ్యాంగ విధానాన్ని అమలులో బాగంగా జరుగుతున్న కుట్ర అని అన్నారు. అందుకే డాక్టర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అన్నిమతాల స్వేచ్ఛ, స్వతంత్రాలను, సమానత్వాన్ని అందించిందని వెల్లడించారు. అది నేడు సవరణల పేరతో తీవ్ర ప్రమాదానికి గురౌతున్న నేపథ్యంలో రాజ్యాంగ పరిరక్షణకు మరో స్వతంత్ర పోరాటాన్ని సంఘటితంగా ఉద్యమించాల్సిన అవసరం నేడు ప్రతి భారతీయ పౌరుడుపై ఉన్నదనే విషయాన్ని జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటి గుర్తుచేస్తున్నదని టి.కాలేషా పేర్కొన్నారు. ఈపై కార్యక్రమంలోఆమ్ ఆద్మీ పార్టీ వ్యవస్థాపక బాగస్వామ్య సభ్యులు మహ్మద్ మోహినుద్దీన్, ఇష్ఫా షేక్ షావలి, ముస్లిం కమిటీ సభ్యులు మహ్మద్ వహీద్, షేక్ ముర్తుజా, అజ్మతుల్లా హైదర్, దౌలత్ బేగం, ఇస్రత్, నసీమ్ , ఖైకస అంజూమ్, మన్సూర్, ఫరీదా, ఖైరూన్, రుక్సాన, హసినా, సాజీద,, రజీయ బేగం తదితరులు హాజరయ్యారు.

# కర్చల్ గ్రామంలో ఘనంగా 135 వ అంబేద్కర్ జయంతి

**కర్చల్ గ్రామంలో డా!!. బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో అంబేద్కర్ 135 వ జయంతిని ఘనంగా నిర్వహించిన గ్రామస్తులు .**
**కర్చల్ గ్రామ యువనాయకులు పవన్ కుమార్.**



**సంగారెడ్డి వస్తావా తెలంగాణ న్యూస్ ప్రతినిధి అనీల్ కుమార్:**రాయికోడ్ మండల్ కర్చల్ గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని ఘనంగా నిర్వహించిన గ్రామ పెద్దలు యువకులు. నీకోసం జీవిస్తే నీలోనే నిలిచిపోతావు. జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు అంటూ, జాతిని చైతన్య పరిచిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తు భారీ ఎత్తున హజరైన గ్రామస్తులు. కర్చల్ గ్రామ యువనాయకుడు. దాడువై పవన్ కుమార్ మాట్లడుతూ. భారత రాజ్యాంగ నిర్మాత, అట్టడుగు వర్గాల భాగ్య విధాత యావత్ జాతికి నిత్య స్ఫూర్తి ప్రధాత. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కర్చల్ గ్రామంలో ఘన నివాళ్లు అర్పించిన గ్రామస్తులందరికి దన్యవాదాలు తెలిపారు .అంబేద్కర్ అందరివాడు ఈరొజు అన్ని కులాలు ,మతాలు గౌరవించే ఎకైక వ్యక్తి అంబేద్కర్ గారు అని. యువనాయకుడు. పవన్ కుమార్ తెలిపారు .అణగారిన వర్గాలకి ఎదురయ్యే ఇబ్బందులను దశాబ్దాల క్రితమే ఆలోచించి అద్భుతమైన రాజ్యాంగాన్ని తయారుచేసిన గొప్ప మేధావి అంబేద్కర్ అని యువనాయకుడు పవన్ కుమార్ కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్. గంప భద్రి ప్రసాద్. మాజీ సర్పంచ్. గంప చంద్రశేఖర్ సౌకరి. ఎంపీటిసి. గాజుల బాబు కుమార్. తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి. గ్రామ కార్యదర్శి వసంత్ రావు. ఫీల్డ్ అసిస్టెంట్. రవి కుమార్. డీలర్ శివప్ప సౌకరి. రాచిరెడ్డి. చంద్రరెడ్డి ఉమ్మర్ ఖాన్. అహ్మద్. శామయ్య , అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు. అశోక్. ఉపాధ్యాక్షులు. రవి కుమార్. శ్రీకాంత్. భూమయ్య. నర్సింహా. రవి. అశోక్. శామయ్య. కుమార్. తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు

**మాజీ సర్పంచ్ ఆందోల్ కృష్ణ**





**చౌటకూర్// వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి ఏప్రిల్ 14:** అపర మేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం చౌటకూర్ మండలంలోని పలు గ్రామాల్లో నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాధ్ దాన్పల్లి గ్రామ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచుల పోరం ఐక్యవేదిక వ్యవస్థాపకుడు ఆందోల్ కృష్ణ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం రాసి ఉండకపోతే ఈరోజు భారత సమాజం స్వేచ్ఛ వాయువు పీల్చేవారు కాదన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి గా అంబేద్కర్ మెలిగారన్నారు. ప్రపంచ మేధావులలో మొదటి స్థానం అంబేద్కర్కు దక్కిందన్నారు. అంబేద్కర్ కు 35 డాక్టరేట్ బిరుదులు ప్రకటించబడ్డాయని, ఇప్పటివరకు అన్ని బిరుదులు సాధించిన మేధావి మరొకరు లేరన్నారు. నేటి సమాజం అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డా. సిద్ధమ్మ, మాజీ ఉప సర్పంచ్ చంద్రకళ చంద్రయ్య, పెంటయ్య యూత్ అధ్యక్షుడు అనిల్ రమేష్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రమేష్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బాల్రాజ్ షఫీ సద్దాం మక్సుధలి కాశీనాథ్ కృష్ణంరాజు అరుణ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు :మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి

**బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహెూన్నత వ్యక్తి అంబేద్కర్..**





**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**భారత రాజ్యాంగం రక్షించాలి అన్ని కులాలకు రిజర్వేషన్ వర్తించాలనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని గ్రామ గ్రామా నిర్వహించి అంబేద్కర్ జయంతి రోజున కార్యక్రమం ముగిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి తెలిపారు. అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా మనోహర్ బాద్ మండలంలోని లింగారెడ్డి పేట గ్రామంలో కాంగ్రెస్ నాయకులు పెంట గౌడ్, అంబేద్కర్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో గ్రామంలో రాజ్యాంగం రక్షించాలి రిజర్వేషన్లు అందరికీ వర్తించాలని నిర్ణయంతో అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని నినాదాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జై భీమ్ జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చారని అంబేద్కర్ అన్ని వర్గాలకు రిజర్వేషన్లు వర్తించాలని ఉద్దేశంతో రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. రిజర్వేషన్లు 50% నుంచి ఉండదన్న నినా దాన్ని రాహుల్ గాంధీ వ్యతిరేకించారని జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ర్యకల కృష్ణ గౌడ్, మల్లేష్, కృష్ణ ,శ్రీనివాస్,రవీందర్,తొగరిశంకర్,కళ్యాణ్ దాస్, గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు తొగరి యాదగిరి, ఉపాధ్యక్షులు అబ్బ దాసరి బాలేష్,ఓంప్రకాష్ బాబు,శ్రీకాంత్,అంబేద్కర్ సం ఘం నాయకులు,యువకులు,మహిళలు తదితరులు పాల్గొ న్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం గ్రామస్తుల సమక్షంలో రాజ్యాంగాన్ని రక్షిస్తామంటూ ప్రతిజ్ఞ చేయించారు.

# పచ్చని ప్రకృతిని కాపాడండి

**ప్యారా నగర్ నల్లవల్లి డంప్ యార్డ్ కు వ్యతిరేకంగా 69వ రిలే నిరాహారదీక్షలు**
**రిలే నిరాహార దీక్షలో గుమ్మడిదల అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు**



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల మండల పరిధిలోని ప్యారా నగర్-నల్లవల్లి ప్రాంతాల్లో ప్రతిపాదిత డంప్ యార్డ్ నిర్మాణానికి వ్యతిరేకంగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారంతో 69వ రోజుకు చేరుకున్నాయి. స్థానిక ప్రజలు, రైతులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున ఈ దీక్షలలో పాల్గొంటూ తమ నిరసనను తెలిపుతున్నారు. నిరసన కార్యక్రమం లోచిమ్ముల గోవర్ధన్ రెడ్డి,కుమార్ గౌడ్, నరసింహారెడ్డి నాగేందర్ గౌడ్, భాస్కర్ రెడ్డి మద్ది బాల్ రెడ్డి లక్ష్మీనారాయణ బిక్షపతి రెడ్డి, మోహన్ రెడ్డి, కుమ్మరి వెంకటేష్ సూర్యనారాయణ, ఆంజనేయు లు, భాస్కర్ గౌడ్, తుడుము రవి నిరుడి రమేష్, పోతరాజు సత్యనారాయణ,మండల జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబా సాహెబ్ అంబేద్కర్ : రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు చిట్కుల మహిపాల్ రెడ్డి..

### విద్యను అందరికీ చేరువ చేయడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి ఆదర్శప్రాయం





**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మనోహరబాద్ మండలం లింగారెడ్డిపేట గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా, రాష్ట్ర సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు చిట్కూల మహిపాల్ రెడ్డి అంబేద్కర్ కుల సంఘం నాయకులు, గ్రామస్తులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు చిట్కుల మహిపాల్ రెడ్డి, అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబెద్కర్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన్ను స్మరించుకుంటూ గర్వంగా ఉందని . సామాజిక సమానత్వం, మానవ హక్కులు మరియు ఆయన పోరాటం చేశారని, అందరికి అంబెద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన చూపిన మార్గంలో నడుచుకుం టూ సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ అనే విలువలను కాపాడుకుందాం. అని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో మనందరం నడవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమాజంలో ఎవరికి ఎవరు తక్కువ కాదని సమనతావాదాన్ని చాటి చెప్పిన మహా మేధావి అంబేద్కర్ అని చెప్పారు. మహానీయుల సిద్దాంతాలు నేటి తరాల వారు తెలుసుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, మైనార్టీ నాయకులు కోపరేటివ్ డైరెక్టర్ జావిద్ భాష , మండల ఉప సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు మన్నే ధర్మేందర్, సురేష్ గౌడ్,రంగు గణేష్,శ్రీకాంత్ రెడ్డి, నర్సిములు, రమేష్, నరేష్ గౌతమ్ గౌడ్, అనిల్ రెడ్డి, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు తోగారి యాదగిరి, ఉపాధ్యక్షులు ఎ బాలేష్, సంఘం నాయకులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పిపడ్ పల్లి గ్రామంలో ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి

### బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో,డాక్టర్ అంబేద్కర్ 134 వ జయంతిని ఘనంగా నిర్వహించిన గ్రామస్తులు



**సంగారెడ్డి వస్తావా తెలంగాణ న్యూస్ ప్రతినిధి అనీల్ కుమార్:**సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల్ పిపడ్ పల్లి గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని ఘనంగా నిర్వహించిన గ్రామ పెద్దలు యువకులు. నీకోసం జీవిస్తే నీలోనే నిలిచిపోతావు. జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు అంటూ, జాతిని చైతన్య పరిచిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి. ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహానీయునికి ఘన నివాళులు అర్పిస్తు భారీ ఎత్తున హాజరైన గ్రామస్తులు. పిపడ్ పల్లి గ్రామ అంబేద్కర్ యూత్ అధ్యక్షులు శ్రీను,గౌరవ అధ్యక్షులు పనేగారి అంబు,మాట్లడుతూ. భారత రాజ్యాంగ నిర్మాత, అట్టడుగు వర్గాల భాగ్య విధాత యావత్ జాతికి నిత్య స్ఫూర్తి ప్రధాత. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా పిపడ్ పల్లి గ్రామంలో ఘన నివాళ్లు అర్పించిన గ్రామస్తులందరికి దన్యవాదాలు తెలిపారు .అంబేద్కర్ అందరి వాడు ఈరోజు అన్ని కులాలు ,మతాలు గౌరవించే ఎకైక వ్యక్తి అంబేద్కర్ అని. యుత్ అధ్యక్షులు శ్రీను తెలిపారు .అణగారిన వర్గాలకి ఎదురయ్యే ఇబ్బందులను దశాబ్దాల క్రితమే ఆలోచించి అద్భుతమైన రాజ్యాంగాన్ని తయారుచేసిన గొప్ప మేధావి అంబేద్కర్ అని అధ్యక్షులు శ్రీను కొనియాడారు. ఇట్టి కార్యక్రమం లో అంబేద్కర్ యూత్ అధ్యక్షులు శ్రీను, గౌరవ అధ్యక్షులు అంబు, ఉపాధ్యక్షులు తుకారాం,గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ రవి, మాజీ ఉప సర్పంచ్ మోహన్, అంబు పటేల్, పుండ్యాపల్లి వెంకట్ పటేల్,సంతోష్ పటేల్, సోనైలా స్వామిదాస్,గవునికాడి యాదయ్య, మోహన్, పిరయ్య, మంచేందర్, సంజీవ్, శ్రీను, దశరథ్,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### 25వసారి రక్తదానం చేసిన సిజిఆర్





**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**గుమ్మడిదలలో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పలువురు యువకులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అడిషనల్ ఎస్పీ సంజీవరావు పాల్గొన్నారు. సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి స్వయంగా రక్తదానం చేసి మిగతా వారికి స్ఫూర్తినిచ్చారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గం మన సమాజానికి వెలుగునిస్తుందన్నారు. సమానత్వం, సాంఘిక న్యాయం కోసం ఆయన పోరాటాన్ని ఈ తరం గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు.అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేశారు. ప్రజల్లో సామాజిక బాధ్యతాభావాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు అవసరమని వారు పేర్కొన్నారు. కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, నాగేందర్ గౌడ్, ప్రతాపరెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, నర్సింగరావు, ఉదయ్ కుమార్, ఐలేష్,తుడుం రవి తుడుం శ్రీనివాస్ పోతరాజు సత్యనారాయణ, నిరుడి రమేష్,స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, పెద్ద సంఖ్యలో అంబేద్కర్, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్





### మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి

**మేడ్చల్ వాస్తవ తెలంగాణ:**అనగారిన వర్గాల సంక్షేమం కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన కృషి స్ఫూర్తిదాయకం మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ తోటకూర వజ్రేష్ (జంగయ్య) యాదవ్ ఆ మహనీయుడి ఆశయాలను నేటితరం కొనసాగించాలి,రాజ్యాంగ నిర్మాత కలలుగన్న సమ సమాజ స్థాపన దిశగా గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ త్రిసభ్య కమిటీ సభ్యులు రెడ్డంగారి నవీన్ రెడ్డి మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మేడ్చల్ జిల్లా కేంద్రంలోని నియోజకవర్గం మేడ్చల్ పట్టణంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ త్రిసభ్య కమిటీ సభ్యులు రెడ్డం నవీన్ రెడ్డి,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ తోటకూర వజ్రేష్ జంగయ్య యాదవ్ కలిసి మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత సార్వమానత్వానికి కృషిచేసిన కారణజన్ముడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని తెలియజేశారు అలాగే మేడ్చల్ పట్టణంలో ఉమ్మడి మేడ్చల్ మండల్ మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ యాత్రలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమాలకు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి తో పాటు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం మాజీ అధికార ప్రతినిధి గరిసెల సురేందర్ ముదిరాజ్ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ కుమార్ గౌడ్ గుండ్ల పోచంపల్లి మేడ్చల్ మండల అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్ గోమారం రమణా రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఊదండపురం సత్యనారాయణ మాజీ మున్సిపల్ చైర్మన్ దీపిక నరసింహా రెడ్డి మాజీ కౌన్సిలర్లు కౌడే మహేష్ కురుమ,జాకెట్ దేవా,రొయ్యపల్లి మల్లేష్ గౌడ్,బత్తుల శివ కుమార్ యాదవ్,చాప రాజు,మరి శ్రీనివాస్ రెడ్డి,పెంజర్ల స్వామి యాదవ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దుర్గం శివ శంకర్ ముదిరాజ్ ఉమ్మడి మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సద్ది సంజీవ రెడ్డి సింగరేణి పోచయ్య వరదా రెడ్డి బొక్క రఘుపతి రెడ్డి వినోద్ గౌడ్ మర్రి రాజశేఖర్ రెడ్డి సిహెచ్ శేఖర్ గౌడ్ దుర్గం వెంకటేష్ చంద్రయ్య గౌడ్ బిపిటి రాజు గర్దాస్ నరేందర్ నాగభూషణం ముక్కెర ఆనంద్ కుమార్ సద్ది ప్రకాశ్ రెడ్డి మురళి గౌడ్ దాత్రికా లింగం రామన్నగారి సంతోష్ గౌడ్ పత్తి శంకర్ మున్సిపల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రేమలత,గౌర్ల మల్లీశ్వరి రాజు కురుమ,ఎస్సీ సెల్ ఏ బ్లాక్ అధ్యక్షులు పానుగంటి మహేష్ పానుగంటి రవీందర్ ఐ ఎన్ టి సి నాయకులు కావేరి శేఖర్ మోహన్ రెడ్డి బీసీ సెల్ గుండ్ల పోచంపల్లి అధ్యక్షులు విజయ్ మైనారిటీ సెల్ నాయకులు పాషా ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మామిండ్ల రాహుల్ యాదవ్ మేడ్చల్ మండలం మున్సిపల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు నాగరాజ్ గౌడ్ లవంగు రాకేష్ కొండల్ రెడ్డి సాయికిరణ్ యూత్ కాంగ్రెస్ నాయకులు వేముల రంజిత్ రెడ్డి నడికొప్పు రంజిత్ ముదిరాజ్ చెవిటి అవినాష్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుబంధ సంస్థల అధ్యక్షులు యువజన విభాగం నాయకులు మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్134 వ జయంతి ఘనంగా వేడుకలు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:**సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో అంబేద్కర్ స్ఫూర్తితో సిపిఐ పోరాటాలు సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు తాజుద్దీన్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం స్ఫూర్తితోనే సిపిఐ పార్టీ పోరాటాలు చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదకార్యదర్శివర్గ సభ్యుడు తాజుద్దీన్ అన్నారు . సోమవారం సదాశివపేటలో సిపిఐ పార్టీ కార్యాలయం అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సిపిఐ నేతలతో కలిసి పూలమాలలు అర్పించారు సోమవారం సదాశివపేటలో సిపిఐ పార్టీ కార్యాలయం అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు తాజొద్దిన్ సిపిఐ నేతలతో కలిసి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా తాజొద్దీన్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల ప్రజల కోసం అణగారిన వర్గాల వర్గాల అభివృద్ధి కోసం సిపిఐ పోరాటం చేస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు షఫీ అహ్మద్ సాధిక్ అలీ, బుజ్జమ్మ, ప్రియాంక, ముస్తఫా,సత్యమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించారు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పూలమాలవేసి సన్మానించడం జరిగింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పుట్టడమే మన అదృష్టం అని అనుకుంటాము కదా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత గడ్డపై పుట్టడం భారతదేశ అదృష్టంగా భావించవచ్చు ఎందుకంటే ఆయన మామూలు వ్యక్తి కాదు మహోన్నత భావాల శక్తి అయినటువంటి జీవిత కన్నీటి సముద్రం ప్రతిరోజు పోరాటాల మయం చుట్టూ అవమానాలు హేళనలు చేసి సమాజంలో అంటరాని వాడిగా ముద్ర వేయడం జరిగింది అటువంటి సమస్య నుండి ఒక్కొక్కరు ముందుకు అడుగువేసి ల గా అందల అడుగులు కుటీల రత్నాలు అలాంటి చోట అన్నింటిని మౌనంగా భరిస్తూ పర్వతమంత సహనంతో వెలుగుతూ పులి చెక్కిన శిల్పంలా అతను తాను మన చుట్టుకో రాజ్యాంగ నిర్మాతగా మారి ఈ దేశాన్ని సరైన దిశ నిర్దేశం చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇందులో పాల్గొన్నటువంటి కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ చైర్మన్ మునిపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిరంజీవి తదితరులు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది

## సూరారం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని ఘనంగా నిర్వహించారు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:**సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలో సూరారం గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ శిరీష అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ జెండా ఎగరవేసి పూలమాలవేసి నివాళులర్పించారు అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన దేశానికి అందించిన సేవలు త్యాగాలను మాట్లాడుతూ శిరీష గ్రామపంచాయతీ సెక్రటరీ శిరీష కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ మొగ్ధం పటేల్ టిఆర్ఎస్ పార్టీ కోఆప్షన్ మెంబర్ సలావుద్దీన్ ఎస్సీ కాలనీ వార్డ్ మెంబర్ శ్రీనివాస్ ప్రవీణ్ కుమార్ ధనరాజ్ శ్రీనివాస్ మచ్చేందర్ నాగేష్ నవాజ్ లింగయ్య బందయ్య తుల్జయ నవీన్ కుమార్ పవన్ అశోక్ రాజు ప్రసాద్ అంబేద్కర్ యూత్ చిన్నపెద్ద తేడా లేకుండాఅంబేద్కర్ జయంతి ఘనంగా జరుపుకున్నారు

## రాజ్యాంగ స్ఫూర్తిప్రదాత బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్

### మాజీ ఎఫ్ డి సి చైర్మన్ ప్రతాప్ రెడ్డి



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** డాక్టర్ అంబేద్కర్ అన్ని వర్గాలకు రాజ్యాంగ పలాలు అందించిన స్ఫూర్తి ప్రదాత ఆయన సేవలు మరువరానివని రాష్ట్ర మాజీ ఎఫ్డిసి చైర్మన్ ప్రతాప్ రెడ్డి తెలిపారు. తూప్రాన్ లో అంబేద్కర్ సంఘం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ వద్ద గల డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్, మన్నె శ్రీనివాస్ ,ప్రవీణ్, ప్రభాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకట్ గౌడ్, మల్లేష్ ,నర్సింగరావు, స్వామి, రాములు, అంబేద్కర్ సంఘం నాయకులు, యువకులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో సంబు ప్రభాకర్



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్:**అంబేద్కర్ జయంతి సందర్భంగా మేడ్చల్ పట్టణం లోని అంబేద్కర్ విగ్రహానికి బి ఆర్ టి యు మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సంబు ప్రభాకర్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంబు ప్రభాకర్ మాట్లాడుతూ రాజ్యాంగ సృష్టికర్త అయిన అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. అంబేద్కర్ చేసిన సేవలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలన్నారు. ప్రతి ఒక్కరికీ సమాన న్యాయం జరుగుతుందంటే అది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పుణ్యమేన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ 3వ వార్డు బి ఆర్ ఎస్ నాయకుడు రాజ్ కుమార్, నాయకులు గడ్డం నర్సింగ్ రావు, ఎర్రోళ్ల దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

4 వాస్తవ తెలంగాణ GENERAL NEWS
https://epaper.vasthavatelangana.com
మంగళవారం, ఏప్రిల్ 15, 2025

# కిష్టాపూర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**మాజీ కౌన్సిలర్ రామన్న గారి మణికంఠ గౌడ్**



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ:** మేడ్చల్ మున్సిపాలిటీలోని కిష్టాపూర్ నాలుగవ వార్డులో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు కన్నుల పండుగ కిష్టాపూర్ లో నిర్వహించడం జరిగింది ముఖ్యఅతిథిగా రామన్న గారి మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ పూలమాలలు వేసి అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో మణికంఠ గౌడ్ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం స్టేట్ ప్రెసిడెంట్ రాములు మరియు మండల ప్రెసిడెంట్ నవీన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి ఈ కార్యక్రమంలో స్వామి పాపన్న గారి రాజు బుజ్జి సాయికుమార్ యూత్ ప్రెసిడెంట్ భాస్కర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకల్లో దమ్మాయిగూడ లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి..



**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్:** మేడ్చల్ జిల్లా దమ్మెగూడ మున్సిపాలిటీ ఆర్జికే కాలనీలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ వేడుకల్లో నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ,దమ్మెగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముప్పా రామారావు , దమ్మెగూడ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సంజీవరెడ్డి ,మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేతా, కీసరగుట్ట ట్రస్ట్ బోర్డ్ మెంబర్ ప్రసాద్ గౌడ్,మాల సంఘం నాయకులు ఆర్ జి కే కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఆర్.ఎస్పీ. పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఆర్.ఎస్.పి పార్టీ అధ్యక్షులు జే.శ్రీనివాస్**




**వాస్తవ తెలంగాణ న్యూస్:** ఈ రోజు రాష్ట్ర సామాన్య ప్రజా పార్టీ ప్రధాన కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు, కంటెస్టెడ్ మేడ్చల్ ఎమ్మెల్యే జే.శ్రీనివాస్ ,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు...ఈ సందర్భంగా జే.శ్రీనివాస్ మాట్లాడుతూ అణిచివేతకు గురియైన జాతుల నుండి ఉద్భవించిన మహనీయుడు అంబేద్కర్, సమ సమాజ నిర్మాణం కోసం, బలహీన వర్గాల కోసం, పేద వర్గాల కోసం పోరాటం చేసిన సామాజిక, రాజకీయ, ఆర్థికవేత్త, విశ్వజ్ఞాని డా.బాబాసాహెబ్ అంబేద్కర్.. కుల నిర్మూలన, సమ సమాజ స్థాపన కోసం తన తనువునంత ధారపోసిన త్యాగ శీలి స్ఫూర్తి ప్రధాత.సామాజిక రాజకీయ సిద్ధాంతకర్త మానవ చరిత్రలో అత్యంత ప్రభావితమైన వ్యక్తుల్లో అంబేద్కర్ ఒక్కరూ..భారత దేశ ప్రజల సమస్యలను అంబేద్కర్ అర్థం చేసుకున్నంతగా ఎవరూ అర్థం చేసుకోలేదు, కాబట్టి అంబేద్కర్ చూపిన బాటలో ఆయన ఆశయ సాధన కొరకు, మనందరం నడవటమే భారత దేశానికి అన్ని విధాలా శ్రేయస్కరం అని ఆర్.ఎస్.పి పార్టీ అధ్యక్షులు, కంటెస్టెడ్ మేడ్చల్ ఎమ్మెల్యే జే.శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.పి పార్టీ నాయకులు ముక్కెర లక్ష్మీనారాయణ, యాదారం ప్రవీణ్ కుమార్, శ్రీకాంత్,గోవర్ధన్, నీరుడి పద్మారావు,సుమిత్ ప్రమోద్,సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ జి ఎస్ కిడ్స్ స్కూల్ అధ్వర్యంలో ఆరోపిక్ స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు...

**ప్రారంభించినా మదిరెడ్డి వెంకట్ రెడ్డి...**






**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్:** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ ఈస్ట్ గాంధీనగర్ లోఈ జి ఎస్ కిడ్స్ స్కూల్ వారు ఏర్పాటు చేసిన ఎరోపిక్ స్పోర్ట్స్ అకాడమీ నీ నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి , మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎక్స ఎంఎంపీపి స్వప్న, స్కూల్ ప్రిన్సిపల్ బెంజిమెన్, మాజీ వార్డు మెంబర్ సత్యం సాగర్, కాలనీ సెక్రెటరీ శ్రావణ్ మరియు ఎన్జీ కె మూర్తి , మరియు కాలనీవాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలు నాగారం ఘనంగా నిర్వహణ

**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్:** నాగారం మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు కొండబోయిన నాగరాజు యాదవ్ అధ్యక్షతన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని రాంపల్లి చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగ పీఠిక (Preamble) అందరితో చదివించారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ,డా.అంబేద్కర్ ఆర్థికవేత్త, న్యాయవేత్త, రాజకీయ నాయకుడు, మరియు భారత రాజ్యాంగ నిర్మాతగా గొప్ప సేవలు అందించారని పేర్కొన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని సమాజంలోని ప్రతిఒక్కరు ఐక్యతగా జీవిస్తూ మంచి సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.గత 60 సంవత్సరాలలో ఏ ప్రభుత్వం కూడా పార్లమెంట్ సెంట్రల్ హాల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయలేకపోయిందని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చొరవ తీసుకుని రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన పార్లమెంట్ సభ్యులు ఉండే కేంద్ర హాల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు.అలాగే అంబేద్కర్ కి సంబంధించిన ఐదు పవిత్ర క్షేత్రాలను “పంచతీర్థ”గా భారత





ప్రభుత్వం ప్రకటించిందని వివరించారు. ఆ ఐదు తీర్థాలు:

1. మధ్యప్రదేశ్ – జన్మస్థలం
2. లండన్ – విద్యనభ్యసించిన సమయంలో నివాస స్థలం
3. నాగ్‌పూర్ – దీక్షాభూమి
4. ఢిల్లీ – మహాపరినిర్వాణ స్థలం
5. ముంబై – చైత్యభూమి

ప్రతి ఒక్కరూ ఈ పవిత్ర క్షేత్రాలను దర్శించి అంబేద్కర్ మార్గాన్ని అనుసరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు మునిగంటి సురేష్, జిల్లా కార్యదర్శి గణపురం శ్యామ్ సుందర్ శర్మ, మాజీ ఎంపిటిసి తరిగొప్పుల బలరాం మాజీ కౌన్సిలర్లు బుద్ధవరం లక్ష్మి, బిజ్జా శ్రీనివాస్ గౌడ్, రామారం మహేందర్ గౌడ్, మాజీ అధ్యక్షులు బుద్ధవరం వేణుగోపాల్, నక్క కిషోర్ గౌడ్, మారేష్, భువనేశ్వరి, మామిడి జంగారెడ్డి, రామక్కపేట రవీందర్ రెడ్డి, సూర్యశేఖర్ రెడ్డి, వోల్లల శ్రీనివాస్ గౌడ్, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, కర్ర వెంకటేశ్వరరావు, జూపల్లి నరేష్, సురేందర్ రెడ్డి, నెల్లుట్ల నవీన్, సతీష్ రెడ్డి, వామన్ , వినయ్ రెడ్డి, వెంకట చారి, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# కొడాలి నాని హెల్త్ పై బిగ్ అప్డేట్ షిఫ్టింగ్, జగన్ కు సమాచారం

**అమరావతి:** వైసీపీ నేత కొడాలి నాని ఆరోగ్యం పైన కీలక అప్డేట్ అందుతోంది. గుండె సంబంధిత సమస్యలతో కొడాలి నాని ముంబాయిలోని మాజీ మంత్రి కొడాలి నాని ఆరోగ్యం పై వైద్యులు కీలక అంశాలను వెల్లడించారు. నానికి గుండె శస్త్ర చికిత్స విజయవంతం అయింది. ముంబైలోని ఏషియన్ హార్ట్ కేర్ సెంటర్ లో చీఫ్ సర్జన్ డాక్టర్ రమాకాంత్ పాండే నేతృత్వంలో బైపాస్ సర్జరీ నిర్వహించారు. సర్జరీ తరువాత కొడాలి నాని క్రమేణా కోలుకుంటున్నారు. మాజీ సీఎం జగన్ వైద్యులతో మాట్లా డారు. జగన్ సూచనల మేరకు మాజీ మంత్రి ముంబాయి వెళ్తున్నారు.కోలుకున్న కొడాలి నానిగుండె ఆపరేషన్ తరువాత కొడాలి నాని ఆరోగ్యం నిలకడగా ఉంది. సర్జరీ తరువాత పూర్తిగా వైద్యుల పర్యవేక్షణలో ఉంచారు. ఐసీయూ నుంచి సాధారణ రూమ్ కు తరలించారు. కొడాలి నాని తిరిగి కోలుకుంటున్నట్లు వైద్యులు వెల్లడించారు. ఆస్పత్రిలోనే నెమ్మదిగా నడిపించినట్లు నాని కుటుంబ సభ్యుల ద్వారా సమాచారం అందుతోంది. కొడాలి నాని ఈ నెల 19 లేదా 20న ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. హైదరాబాద్ లోని ఏజీఐ లో భవిష్యత్ చికిత్స తీసుకోనున్నట్లు సమాచారం.



ప్రస్తుతం కొడాలి నాని కోలుకోవటంతో.. మరి కొంత కాలం హైదరాబాద్ లోనే ఉండనున్నారు. వచ్చే నెల మరోసారి ముంబాయి ఆస్పత్రిలో చెకప్ కోసం వెళ్లాల్సి ఉంటుందని తెలుస్తోంది.కొడాలి నాని ఆరోగ్యం పైన మాజీ సీఎం జగన్ ఆరా తీసారు. కాగా, తాజాగా కొడాలి నాని డిశ్చార్జ్ సమాచారం జగన్ కు అందించారు. దీంతో, కొడాలి నాని పరామర్శ కోసం మాజీ మంత్రి పేర్ని నాని ముంబాయి వెళ్లనున్నట్లు పార్టీ నేతల సమాచారం. నాని కోలుకున్నా.. కొంత కాలంగా పూర్తిగా రాజకీయాలకు దూరంగా ఉండాల్సిందేనని చెబుతున్నారు. కాగా, నాని తిరిగి ఆరోగ్యంగా రావాలని ఆయన అభిమానులు.. పార్టీ కేడర్ పూజలు చేసింది. తొలుత హైదరాబాద్ లో నానికి వైద్య పరీక్ష లు చేసిన సమయంలో గుండెలో మూడు రక్త నాళాలు పూడుకుపోయినట్లు గుర్తించారు. బైపాస్ అవసరమని నిర్ధారించటంతో ప్రత్యేక విమానంలో ముంబాయికు తరలించారు.దీంతో, ఈ నెల 2వ తేదీన ఏషియన్ హార్ట్ కేర్ సెంటర్ లో చీఫ్ సర్జన్ డాక్టర్ రమాకాంత్ పాండే నేతృత్వంలో దాదాపు 8 గంటల పాటు బైపాస్ సర్జరీ నిర్వ హించారు. సర్జరీ నిర్వహించిన తరువాత వీడియో కాల్ ద్వారా తొలుత కుటుంబ సభ్యులతో వైద్యులు మాట్లాడించారు. ఇప్పుడు ఆస్పత్రిలోనే నెమ్మదిగా నడిపిస్తున్నారు. సర్జరీ తరువాత తొలుత నెల రోజుల వరకు ఆస్పత్రిలో నే నాని ఉండాల్సి ఉంటుందని వైద్యులు వెల్లడించారు. ఇప్పుడు నాని కోలుకోవటంతో.. మిగిలిన చికిత్స హైదరాబాద్ లో కొనసాగించేలా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో.. ఈ నెల 20న నాని ముంబాయి నుంచి హైదరాబాద్ వచ్చే అవకాశం ఉంది. అయితే, నాని ఆరోగ్య కారణాలతో ఎవరినీ కలిసే అవకాశం లేదని తెలుస్తోంది.

# ఆవర్తనం ఎఫెక్ట్ ఏపీలో ఈ జిల్లాలకు తీవ్ర హెచ్చరిక



**అమరావతి:** తెలుగు రాష్ట్రాల్లో విభిన్నమైన వాతావరణ పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఓ వైపు ఎండలు మండిపోగా, మరోవైపు అకాల వర్షాలు కురుస్తున్నాయి. దీంతో, జనం తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. రానున్న రెండు రోజులు పాటు రాష్ట్రానికి వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించింది సోమ, మంగళవారం ఎండలు దంచి కొడతాయని హెచ్చరించింది. ఇప్పటికే రికార్డు స్థాయిలో నమోదు అవుతున్న ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉంది. ఎండ సమయంలో బయటకు రావద్దని అప్రమత్తం చేస్తున్నారు. అదే విధంగా ఈదురు గాలుల కారణంగా పలు ప్రాంతాల్లో పంట నష్టం జరిగింది.పెరుగుతున్న వడగాల్పులుఏపీలో పలు జిల్లాల్లో ఈ రోజు, రేపు వడ గాల్పుల తీవ్రత పెరగనుంది. ఉష్ణోగ్రతలు పెరుగుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లోనూ ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఏపీలో అటు అకాల వర్షాలతో పాటుగా ఈదురు గాలులు .. ఇటు ఎండల తీవ్రతతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నరు. విపత్తు నిర్వహణ సంస్థల తాజా బులెటిన్ ప్రకారం రాయలసీమ, పల్నాడు ప్రాంతాల్లో 41 నుంచి 43 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. తెలంగాణలో ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 42.7 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు రికార్డు అయ్యాయి.ఈ రోజు, రేపు మరింతగా ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అలర్ట్ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో అకాల వర్షాలు కురుస్తున్నాయి. ఏపీలోని 66 మండలాల్లో స్వల్పంగా, 7 మండలాల్లో వడగాల్పులు తీవ్రంగా నమోదయ్యాయి. రాయలసీమలో వడగాల్పులు మరింత తీవ్రంగా ఉన్నాయి, ముఖ్యంగా వైఎస్సార్ జిల్లా అట్లూరులో 41.4 డిగ్రీలు నమోదైంది. తెలంగాణలో ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో వడగాలులు ప్రజల రోజువారీ పనులపై తీవ్ర ప్రబావం చూపుతున్నాయి. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల మధ్య వడగాలుల తీవ్రత అధికంగా ఉంది. ఈ సమయంలో ఇంట్లో నుంచి బయటకు రావొద్దని వాతావరణ శాఖ సూచించింది.బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అకాల వర్షాలు కురుస్తున్నాయి. ఏప్రిల్ 13–16 మధ్య తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. తెలంగాణలో హైదరాబాద్ సహా 16 జిల్లాల్లో వర్షాలు నమోదయ్యే అవకాశం ఉంది. ఏప్రిల్ నెలలో అసాధారణంగా ఏర్పడిన ఉపరితల ఆవర్తనాలే ఈ విభిన్న వాతావరణానికి కారణమంటున్నారు వాతావరణ నిపుణులు. వర్షాలు, సముద్రతీర ప్రాంతాల సామీప్యత వల్ల ఆర్ద్రత స్థాయిలు పెరుగుతున్నాయి., ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ విభాగం సూచిస్తోంది. కోస్తాలో పలుచోట్ల ఉరుములు, పిడుగులు, ఈదురుగాలులతో వర్షం కురిసింది. ఉత్తరాంధ్రలో అల్లూరి జిల్లా సహా అక్కడక్కడా వడగండ్ల వాన కురిసింది.

# కారులో ఊపిరాడక ఇద్దరు చిన్నారులు




**రంగారెడ్డి, ఏప్రిల్ 14:** జిల్లాలోని దామరగిద్దలో విషాదం చోటు చేసుకుంది. కారులో ఊపిరి ఆడక ఇద్దరు చిన్నారులు మృత్యువాత పడ్డారు. తనయ శ్రీ, అభినయ శ్రీ ఆడుకుంటూ ఇంటి ముందు పార్క్ చేసిన కారులోకి వెళ్లారు. వీరు కారులోకి వెళ్లిన వెంటనే డోర్ లాక్ అవడంతో ఊపిరాడక అల్లాడిపోయారు. ఆ తరువాత కొద్దిసేపటికే ప్రాణాలు కోల్పోయారు చిన్నారులు. తనయ శ్రీ, అభినయ శ్రీ అనే ఇద్దరు చిన్నారులు తల్లిదండ్రులతో కలిసి అమ్మమ్మ ఇంటికి వచ్చారు. పెద్ద వాళ్లంతా ఇంట్లో ఉండగా చిన్నారులు ఆడుకుంటూ బయటకు వచ్చారు. తాము కారులో ఆడుకుంటామని పెద్దవాళ్లకు చెప్పారు చిన్నారులు.ఇందుకు వాళ్లు ఓకే చెప్పారు కూడా. దీంతో ఇంటి ఎదురుగా ఉన్న కారులోకి వెళ్లి ఆటల్లో మునిగిపోయారు. కానీ చిన్నారులు కారులోకి వెళ్లిన వెంటనే కారు డోర్ లాక్ అయ్యింది. కొద్దిసేపు ఆడిన చిన్నారులు కారు మొత్తం లాక్ పడిపోవడంతో ఊపరి ఆడక అవస్థలు పడ్డారు. కార్ డోర్ తీసేందుకు ప్రయత్నించినప్పటికీ అది రాలేదు. పెద్దవాళ్లను పిలిచేందుకు ఎంత ప్రయత్నించినప్పటికీ వీరి మాటలు బయటకు వినిపించలేదు. దీంతో కాసేపు కారులో ఊపిరి అందక ఇబ్బంది పడిన చిన్నారులు ఆ తరువాత ప్రాణాలు విడిచారు.అయితే చిన్నారులు కారులో వెళ్లి ఆడుకుంటున్న విషయాన్ని పెద్దలు మరిచిపోయారు. కాసేపటి చిన్నారులు ఇంకా రాలేదని వారు వెళ్లి కారులో చూడగా అప్పటికే ఇద్దరు చిన్నారులు కూడా కారులో విగతజీవులుగా పడి ఉన్నారు. వెంటనే వారిని హుటాహుటిన చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. అప్పటికే ఆ ఇద్దరు చిన్నారులు శ్వాస తీసుకోలేక ప్రాణాలు కోల్పోయారని వైద్యులు నిర్ధారించారు. ఇద్దరు చిన్నారులు ఒకేసారి మరణించడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. విషయం తెలిసిన పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని ఏం జరిగింది అనే దానిపై ఆరా తీస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఏది ఏమైనా.. అమ్మమ్మ ఇంటికి వచ్చి ఆడుకుంటూ చిన్నారులు ఇలా కారులో ఊపిరాడక చనిపోవడం ఆ ప్రాంతంలో తీవ్ర విషాదాన్ని నింపింది.

# ఢిల్లీ యూనివర్సిటీ కాలేజీ గోడలకు 'ఆవు పేడ' పూతలు



**ఢిల్లీ** :చదవేస్తే ఉన్నమతి పోయినట్టుగా ఉంది.. ఢిల్లీ యూనివర్సిటీ వ్యవహారం అంటూ.. నెటిజన్లు నిప్పులు చెరుగుతున్నారు. ఇక, మేధావులు, హక్కుల సంఘాలు, కమ్యూనిస్టు నాయకులు అయితే.. దుమ్ము రేపుతున్న స్థాయిలో.. ఆర్ ఎస్ ఎస్ భావజాలం పూర్తిగా యూనివర్సిటీ కాలేజీలకు అలుముకుందని అంటున్నారు. ఇంతకీ.. ఇంత వివాదానికి కారణం.. కాలేజీలోపలి గోడలకు స్వయంగా ప్రిన్సిపాల్ ఒకరు ఆవుపేడను పూతలుగా పూయడమే!చిత్రంగా ఉన్నప్పటికీ.. నిజం. ఢిల్లీ యూనివర్సిటీ పరిధిలో.. ఢిల్లీలోనే ఉన్న ఝున్సీలక్ష్మీబాయి కాలేజీలో ఈ ఘన కార్యం జరిగింది. సాక్షాత్తూ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రత్యూష వత్సల.. కాలేజీలోని తరగతి గదుల లోపలి గోడలకు రైతుల నుంచి సేకరించిన.. ఆవు పేడను ముద్దలు ముద్దలుగాతీసుకుని స్వయంగా అలికారు. దీనికిగాను ఆమె ఉపాధ్యాయులను కూడా ఆదేశించారు. కానీ, వారు రాబోమని నిరసన వ్యక్తం చేయడంతో స్వయంగా ప్రిన్సిపాలే రంగంలోకి దిగారు.ఇదీ.. వాదన..ఇక, ఈ వ్యవహారం.. వీడియోలుగా మారి.. సోషల్ మీడియాలో రచ్చ రేగింది. చదవేస్తే ఉన్నమతి పోయిన ట్టు కళాశాల లోపలి గోడలకు ఆవుపేడ పూతలేంటి? మహాప్రభో అంటూ.. కామెంట్లు తీవ్రమయ్యాయి. దీనిపై కాలేజీ ప్రిన్సిపల్ సుదీర్ఘవివరణ ఇచ్చారు. ప్రస్తుతం వేసవి ఠారెత్తుతున్న నేపథ్యంలో విద్యార్థులు ప్రశాంతంగా.. చల్లదనంలో చదువుకునేందుకు గాను.. ఇలా క్లాస్ రూమ్ గోడలకు ఆవుపేడ పూసినట్లు ప్రిన్సిపాల్ డా. ప్రత్యూష్ వత్సల వివరణ ఇచ్చారు.అయితే.. దీనిపై విపక్షాలు మాత్రం మోడీ సర్కారుపై విరుచుకుపడుతున్నాయి. గోవు.. ఇప్పుడు కాలేజీ గోడలకు సైతం ఎక్కిందంటూ ఎద్దేవా చేస్తున్నారు. మేధావులు కూడా.. ఆవు పేడతో చల్లదనం వస్తుందని ఎక్కడాలేదని.. పైగా తడిస్తే.. దాని నుంచి వాసన వస్తుందని.. విద్యార్థులకు ఏమాత్రం అది సౌకర్యంగా కూడా ఉండబోదని పెదవి విరుస్తున్నారు.

# టీటీడీకి భారీ విరాళం అందించిన పవన్ కళ్యాణ్ భార్య



**తిరుమల:**ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా లెజినోవా తిరుమల శ్రీవారికి భారీ విరాళం అందజేశారు. ఇటీవల సింగపూర్‌లో జరిగిన అగ్నిప్రమా దంలో గాయపడిన తన కుమారుడు మార్క్ శంకర్ సురక్షితంగా బయటపడటంతో ఆమె మొక్కు తీర్చుకున్నారు. ఇందులో భాగంగానే ఆమె టీటీడీ ఎస్వీ అన్నదానం ట్రస్టుకు రూ.17 లక్షల విరాళం అందజేశారు. ఈ మొత్తాన్ని తన కుమారుడు మార్క్ శంకర్ పేరు మీద చెక్కు రూపంలో అధికారులకు అందజేశారు.అంతకుముందు అన్నా లెజినోవా వేకువజామున శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆమెకు వేదాశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆదివారం నాడు ఆమె శ్రీవారికి తలనీలాలు సమర్పించి, కుమారుడు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.శ్రీవారికి మొక్కులు చెల్లించుకునే క్రమంలో అన్నా లెజినోవా తిరుమలలోని గాయత్రి సదనంలో టీటీడీ ఉద్యోగుల సమక్షంలో డిక్లరేషన్ పత్రాలపై సంతకం చేశారు. అనంతరం ఆలయ సంప్రదాయాలను అనుసరించి, మాడ వీధుల్లో శ్రీ భూ వరహా స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భూ వరహా స్వామి దర్శనం తర్వాత కల్యాణకట్టకు చేరుకొని భక్తులతో కలిసి తలనీలాలు సమర్పించారు.వివాహానికి ముందు క్రిస్టియన్ అయిన అన్నా లెజినోవా, పవన్ కళ్యాణ్ ను వివాహం చేసుకున్న తర్వాత హిందూ ధర్మాన్ని ఆచరిస్తున్నారు. ఆమె గతంలో పలుమార్లు పవన్ కళ్యాణ్ తో కలిసి వివిధ దేవాలయాలను సందర్శించారు. ఇటీవల కుంభమేళాలో కూడా పవన్ తో కలిసి పవిత్ర స్నానం చేశారు.అయితే తిరుమలలో ఆమె సాధారణ భక్తురాలిగా తలనీలాలు సమర్పించడం .. డిక్లరేషన్ ఇవ్వడంపై సోషల్ మీడియాలో హర్షం వ్యక్తమవుతున్నాయి. పవన్ కళ్యాణ్ అభిమానులు , జనసేన కార్యకర్తలు ఆమెకు మద్దతుగా నిలుస్తున్నారు. ఆమె వ్యక్తిగత విశ్వాసాలను గౌరవించాలని కోరుతున్నారు.మొత్తానికి తన కుమారుడి క్షేమం కోసం అన్నా లెజినోవా చేసిన ఈ భారీ విరాళం.. ఆమె తిరుమల సందర్శనపై అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# టెట్రా ప్యాకెట్లలో మద్యం ఆదాయం కోసం రేవంత్ యత్నం



**హైదరాబాద్:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయానికి మించిన ఖర్చులు పెరిగాయి. అమలు చేయాల్సిన పథకాలు బారెడు ఉండగా.. వస్తున్న ఆదాయం.. మూరెడు కూడా లేకపోవడంతో నానా తిప్పలు పడుతు న్నారు. ఇక, కేంద్రం నుంచి సహకారం.. నేతి బీరలో నెయ్యి ఎంతో ఉంటుందో ..ఖచ్చితంగా అంతే ఉంది. దీంతో ఇప్పుడు ఆదాయార్జన పై సర్కారు దృష్టి పెట్టింది. ఈ క్రమంలో మద్యాన్ని మించిన మహత్తర వనరు లేదని భావించిన సర్కారు.. దీనిని మరింత చేరువ చేసేందుకు.. ప్రయత్నించింది.ఈ క్రమంలోనే ఫ్రూట్ జ్యూస్ తరహాలో టెట్రా ప్యాకెట్లలో మద్యం విక్రయాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇదంతా లోగుట్టుగా జరిగినా.. మీడియా పెరుమాళ్లు పట్టేసి.. బహిరంగం చేసేశాడు. ఈ క్రమంలో ఇప్పటి వరకు.. బాటిళ్లలో విక్రయించిన 180 ఎంఎల్ స్థానంలో ఇక నుంచి పెగ్గు మందును కూడా.. టెట్రా ప్యాకెట్లో విక్రయించనున్నారు. అదేవిధంగా 90 ఎంఎల్‌కు కూడా.. ఈ మహర్దశ పట్టింది. దీంతో మందు బాబు ఖుషీఅవుతున్నారు. దీనికి ఆ.. ఈ.. అనే మాటే లేకుండా.. అన్నిబ్రాండ్లకు అనుమతి ఇచ్చేశారు.దీనిని తొలుత మహబూబ్‌నగర్ జిల్లాలో విక్రయాలు ప్రారంభించారు. ప్రభుత్వంతో మెక్‌డొవెల్స్ కంపెనీ మంతనాలు కూడా జరిపి.. మహబూబ్‌నగర్‌లో విక్రయాలకు 2 లక్షల 60 ఎంఎల్, లక్షకుపైగా 90 ఎం ఎల్ టెట్రాప్యాక్‌లను విక్రయానికి పంపించింది. ఇది సక్సెస్ అయితే.. తెలంగాణ అంతటా త్వరలో టెట్రా ప్యాకెట్లలో మద్యం అందుబాటులోకి రాబోతోంది. ఇక, ఇప్పటికే కాంగ్రెస్ పాలిత కర్ణాటకలోనూ ఈ తరహాలో మద్యం విక్రయిస్తున్నారు.ఫ్రూట్ జ్యూస్ తరహాలో మద్యం ప్యాకెట్లను 60 ఎంఎల్, 90 ఎంఎల్, 180 ఎంఎల్ ప్యాకెట్లను అమ్మడం ద్వారా.. బాటిల్ ఖర్చు కంపెనీకి తగ్గుతుండగా.. విక్రయాలు పెరిగి.. సర్కారుకు ఎక్సైజ్ సుంకాల రూపంలో ఆదాయం పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.

# కరిగిపోయిన అంబానీ, అదానీ, ధనికుల సంపద..



**అమెరికా:**ఈ సంవత్సరం భారతీయ సంపన్నులకు అంతగా కలిసి రాలేదని చెప్పక తప్పదు. 2025 ప్రారంభం నుండి వారి సంపద ఒక్కసారిగా భారీగా తగ్గిపోయింది. ముఖ్యంగా భారతదేశంలోని అగ్రశ్రేణి వ్యాపారవేత్తలు ఊహించని నష్టాలను చవిచూశారు. దీనితో వారి మొత్తం సంపద దాదాపు 30.5 బిలియన్లు అంటే సుమారు రూ. 2.6 లక్షల కోట్లకు పైగా ఆవిరైపోయింది. ఈ అనూహ్యమైన పరిణామానికి ప్రధాన కారణాలు స్టాక్ మార్కెట్ అస్థిరత్వం.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న అనిశ్చితులు. అయితే, ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరించిన విధానాలు ఈ పరిస్థితిని మరింత దిగజార్చాయి.ట్రంప్ తన పదవీకాలంలో అమెరికా దిగుమతులు.. ఎగుమతులపై భారీగా పన్నులు విధించిన విషయం తెలిసిందే. ఈ చర్య ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య యుద్ధానికి దారితీసింది. దీని ప్రభావం నేరుగా స్టాక్ మార్కెట్లపై పడింది. భారతదేశంతో సహా అనేక దేశాల స్టాక్ మార్కెట్లు ఒక్కసారిగా కుప్పకూలాయి. ఈ ఆర్థిక సంక్షోభం కేవలం ప్రపంచంలోని అత్యంత ధనవంతులనే కాకుండా, భారతదేశంలోని ముఖేష్ అంబానీ, గౌతమ్ అదానీ, శివ్ నాడార్, సావిత్రి జిందాల్, దిలీప్ సంఘ్వి, అజీమ్ ప్రేమ్‌జీ వంటి ప్రముఖ పారిశ్రామికవేత్తల ఆర్థిక పరిస్థితిని కూడా తీవ్రంగా ప్రభావితం చేసింది.

-అంబానీ నుండి అదానీ వరకు అందరూ నష్టాల్లో:భారతదేశంలోనే అత్యంత ధనవంతుడైన ముఖేష్ అంబానీ ఈ సంవత్సరం ఏకంగా బిలియన్ల సంపదను కోల్పోయారు. దీంతో ప్రపంచంలోని టాప్ 10 ధనవంతుల జాబితా నుండి ఆయన వైదొలగాల్సి వచ్చింది. ప్రస్తుతం అంబానీ 17వ స్థానంలో కొనసాగుతున్నారు. ఆయన మొత్తం సంపద %వి%87.2 బిలియన్లుగా ఉంది. అంతేకాకుండా ఈ సంవత్సరం రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు కూడా 0.10% మేర క్షీణించాయి. మరోవైపు, జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ ఏకంగా 24% నష్టాన్ని చవిచూసింది.ఇక గౌతమ్ అదానీ విషయానికి వస్తే, ఆయన సంపద కూడా భారీగా %వి%6.05 బిలియన్లు తగ్గింది. మార్కెట్లో నెలకొన్న ప్రతికూల పరిస్థితుల కారణంగా ఆయన వ్యాపారాలు కూడా దెబ్బతిన్నాయి. అదానీ గ్రూప్‌కు చెందిన అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఈ సంవత్సరం దాదాపు 9% నష్టపోయింది. సావిత్రి జిందాల్ కూడా బిలియన్ల నష్టాన్ని చవిచూశారు. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ అధినేత శివ్ నాడార్ అయితే అత్యధికంగా నష్టపోయారు. ఆయన సంపద ఏకంగా బిలియన్లు పడిపోయింది.-స్టాక్ మార్కెట్‌లో భారీ పతనం:ఈ సంవత్సరం భారతీయ స్టాక్ మార్కెట్ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంది. ప్రధాన సూచీలు అయిన సెన్సెక్స్, నిఫ్టీ దాదాపు 4.5% మేర క్షీణించాయి. అంతేకాకుండా, చిన్న - మధ్య తరహా కంపెనీల సూచీలు అయిన బిఎస్ఇ మిడ్‌క్యాప్ మరియు స్మాల్‌క్యాప్ వరుసగా 14% మరియు 17% చొప్పున భారీగా పతనమయ్యాయి. ఈ క్షీణతకు ప్రధాన కారణం విదేశీ పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను ఉపసంహరించుకోవడం. స్టాక్ మార్కెట్ షేర్ల ధరలు పడిపోవడం.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మాంద్యం వస్తుందనే భయాల కారణంగా భారతీయ స్టాక్ మార్కెట్ నుండి భారీగా నిధులను తరలించుకుపోయారు.-సుంకాల ప్రభావంతో సన్నగిల్లిన నమ్మకం:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరించిన విధానాలు ప్రపంచ వాణిజ్య ఉద్రిక్తతలను మరింత పెంచాయి. ఇది భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపింది. పెట్టుబడిదారుల విశ్వాసం సన్నగిల్లింది. ముఖ్యంగా ఎగుమతి ఆధారిత పరిశ్రమలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అంతేకాకుండా దేశంలో నెలకొన్న రాజకీయ అస్థిరత కూడా భారత ఆర్థిక వ్యవస్థను కొంతమేరకు ప్రభావితం చేసింది.

మొత్తానికి, 2025 సంవత్సరం భారతీయ సంపన్నులకు.. ముఖ్యంగా అంబానీ , అదానీ వంటి దిగ్గజాలకు అంతగా కలిసి రాలేదని చెప్పవచ్చు. ప్రపంచ ఆర్థిక పరిస్థితులు, స్టాక్ మార్కెట్ ఒడిదుడుకులు.. ముఖ్యంగా డొనాల్డ్ ట్రంప్ విధానాల కారణంగా వారి సంపద భారీగా కరిగిపోయింది. ఈ పరిణామాలు రాబోయే రోజుల్లో భారత ఆర్థిక వ్యవస్థపై ఎలాంటి ప్రభావం చూపుతాయో వేచి చూడాలి.

# హైదరాబాద్ కన్నా అతిపెద్ద నగరంగా అమరావతి



**అమరావతి** :రాజధాని అమరావతి నిర్మాణంపై ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంటోంది. ప్రస్తుతం 33 వేల ఎకరాల్లో రాజధాని నిర్మిస్తున్నారు. దీనిపూర్తి వైశాల్యం 217.23 చదరపు కిలోమీటర్లు. ఇది ప్రస్తుత హైదరాబాద్ జిల్లా విస్తీర్ణంతో సమానం. విభజిత రాష్ట్రంలో హైదరాబాద్ అంత పెద్ద నగరం రాజధానిగా ఉండాలని భావించిన ముఖ్యమంత్రి చంద్రబాబు దాదాపు 54 వేల ఎకరాలను సేకరించాలని గతంలో నిర్ణయించారు. అయితే అప్పట్లో ఎదురైన సవాళ్లతో 33 వేల ఎకరాలకు కుదించి సీఆర్డీఏను ఏర్పాటు చేశారు. అయితే ఇప్పుడు రాజధాని అమరావతిలో వివిధ సంస్థలు ఏర్పాటుకు అంతర్జాతీయ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. అంతేకాకుండా, విమానాశ్రయం, రైల్వేలైన్, మెట్రో వంటి కోసం అదనంగా భూమి అవసరం ఏర్పడింది. ఇదే సమయంలో కొందరు రైతులు తమ భూములు ఇచ్చేందుకు స్వయంగా ఆసక్తిచూపుతున్నారు. దీంతో రాజధాని అమరావతిని మరింత విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోందని ప్రచారం జరుగుతోంది. రాజధాని అమరావతి విస్తీర్ణం కాబోతోందని, ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ ద్వారా మరో 44 వేల ఎకరాలను సేకరించాలని ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని అంటున్నారు. ఇందుకోసం సీఆర్డీఏ వెలుపల ఉన్న గ్రామాల్లోనూ ప్రజల అభిప్రాయాలను సేకరించాలని ప్రభుత్వ పెద్దలు భావిస్తున్నారని చెబుతున్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల నుంచి ప్రజాభిప్రాయాన్ని ప్రాథమికంగా సేకరించారని అంటున్నారు. గతంలో రాజధానికి భూమిని ఇవ్వడానికి వ్యతిరేకించిన వారు ఇప్పుడు మనసు మార్చుకున్నారని, తమ గ్రామాల్లో భూమిని ప్రభుత్వానికి ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేస్తున్నారని అంటున్నారు. దీంతో రాజధానికి మరో 44 వేల ఎకరాలు సమకూరితే హైదరాబాద్ నగరాన్ని మించిన సిటీ రూపుదిద్దుకుంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.రాజధాని అమరావతిని మూడేళ్లలోగా నిర్మించాలని సీఎం చంద్రబాబు కంకణం కట్టుకున్నారు. ప్రస్తుతం టెండర్ల ప్రక్రియ పూర్తవడంతో పనుల ప్రారంభానికి సరైన ముహూర్తం చూస్తున్నారు. ఈ నెలాఖరులోగా ప్రధాని మోదీ చేతుల మీదుగా అమరావతి పునఃనిర్మాణ పనులు స్టార్ట్ చేయాలని ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇలాంటి సమయంలో రాజధాని కోసం మరో 44 వేల ఎకరాలను సేకరించాలనే ప్రతిపాదన ఆసక్తి రేపుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని అమరావతిలో మొత్తం 92 ప్రాజెక్టులను చేపట్టాలని ప్రతిపాదనలను సిద్ధం చేసింది. ఇందుకోసం రూ.65 వేల కోట్లు నిధులు అవసరమని అంచనా వేస్తోంది. ఈ నిధుల్లో దాదాపు సగం మొత్తం ఇప్పటికే ప్రభుత్వం సమీకరించింది. దీంతో రాజధాని పనులు ప్రారంభానికి ఎలాంటి ఆటంకం లేదని చెబుతున్నారు. అయితే రాజధాని నగరానికి అదనపు హంగులు అద్దడానికి ప్రస్తుతం అందుబాటులో ఉన్న భూమి చాలదని ప్రభుత్వం భావిస్తోంది. ప్రధానంగా అమరావతి పురోగతికి అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు చేయాల్సివుంటుంది. ఇందుకోసం 5 నుంచి 7 వేల ఎకరాల భూమి అవసరమని అంచనా వేస్తోంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న భూమిలో విమానాశ్రయం నిర్మాణానికి భూమి కేటాయించే పరిస్థితి లేకపోవడంతో సమీప గ్రామాల నుంచి ఆ భూమి తీసుకోవాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తోంది.అదేవిధంగా అమరావతి రైల్వేలైన్, అంతర్జాతీయ స్టేడియం, మెట్రో రైలు ఇలా చెప్పుకుంటే పోతే భవిష్యత్తు అవసరాలకు మరింత భూమి అవసరం అంటున్నారు. ప్రస్తుత ప్లాన్ ప్రకారం నవ నగరాలకు సరిపడా భూమి సిద్ధంగానే ఉన్నా, కొన్ని అంతర్జాతీయ సంస్థలు రాజధానిలో భూమిని అడుగుతుండటంతో డిమాండ్ పెరిగిపోయింది. అమరావతిని బెంగళూరు తరహాలో దేశంలోనే టాప్-10 రియాలిటీ సంస్థల భాగస్వామ్యంతో ప్రజల నివాసానికి అనుగుణంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తోంది. గ్రూప్ హౌస్‌లు, హైరైజ్ భవనాలు, కమర్షియల్ కాంప్లెక్స్ లు అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.

అమరావతి విస్తరణ కోసం తుళ్లూరు, అమరావతి, తాడికొండ, మంగళగిరి మండలాల పరిధిలో మొత్తం 11 గ్రామాల్లో 18,080 హెక్టార్లు అంటే సుమారు 44,670 ఎకరాలు భూములు సమీకరించాలని అనుకుంటోంది. కోట్ల విలువ చేసే ఈ భూములను సమీకరణ చేయడం అంటే ప్రభుత్వానికి చాలా భారం. అదే ప్రజలకు భాగస్వామ్యం కల్పించి సమీకరిస్తే ఉభయ తారకంగా ఉంటుందని అంటున్నారు. దీంతో తుళ్లూరు మండలం హరిశ్చంద్రాపురం, వడ్డమాను, పెదపరిమి, అమరావతి మండలం వైకుంఠపురం, ఎండ్రాయి, కర్లపూడి, మోతడక, నిడుముక్, తాడికొండ మండలం తాడికొండ, కంతేరు, మంగ ళగిరి మండలం కాజ గ్రామాల్లో భూ సమీకరణకు ప్లాన్ చేస్తున్నారు.

# లిక్కర్ స్కాంలో వాట్ నెక్స్ట్..

## ఆచూకీ లేని రాజ్ కసిరెడ్డి



**అమరావతి** :ఏపీ లిక్కర్ స్కాంలో ఎలా ముందుకు వెళ్లాలనే అంశం పోలీ సులకు సవాల్ గా మారింది. స్కాంలో కీలక నిందితుడిగా అను మానిస్తున్న వైసీపీ నేత రాజ్ కసిరెడ్డి పరార్ తో పోలీసులు ముం దడుగు వేయలేకపోతున్నారని అంటున్నారు. వైసీపీ మాజీ నేత విజయసాయిరెడ్డి ఇచ్చిన సమాచారంతో మాజీ ఐటీ సలహా దారు రాజ్ కసిరెడ్డికి ప్రత్యేక పోలీసు బృందం (సిట్) నోటీసులు జారీ చేసింది. సిట్ నోటీసులపై హైకోర్టును ఆశ్రయించిన రాజ్ కసిరెడ్డి.. హైకోర్టు ఆదేశాలను భేఖాతరు చేస్తూ విచారణకు ముఖం చాటేశారు. దీంతో ఆయనను అరెస్టు చేసేందుకు సిట్ ఏర్పాట్లు చేస్తోందని అంటున్నారు. అయితే ఈ పరిస్థితిని ముందే ఊహించిన కసిరెడ్డి రాజ్ రెడ్డి అండర్ గ్రౌండుకు వెళ్లి పోయినట్లు చెబుతున్నారు.స్కాంలో కీలక నిందితుడిగా భావి ్తున్న రాజ్ కసిరెడ్డి పత్తా లేకపోవడంతో సిట్ అధికారులు సవాల్ గా తీసుకున్నారని అంటున్నారు. ఆయన కాంట్రాక్టులపై ఫోకస్ చేసినట్లు చెబుతున్నారు. అయితే గత ప్రభుత్వంలో పోలీసు శాఖలో కీలక బాధ్యతలు చూసిన ఓ ఐపీఎస్ అధికారి సలహాలు సూచనలతో సిట్ కు అందుబాటులో లేకుండా, ఎలాంటి ఆధారాలు వదలకుండా రాజ్ కసిరెడ్డి తప్పించుకుంటున్నారని పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం సస్పెన్షన్ లో ఉన్న ఆ పోలీసు అధికారి వైసీపీలో బడా నేతలను రక్షించేందుకు రంగంలోకి దిగారని అంటున్నారు. దీంతో ఆ పోలీసు అధికారి కదలికలు, ఆయన ఫోన్, ఇతర సాంకేతిక అంశాలపైనా పోలీసులు ఫోకస్ చేశారంటున్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన నుంచి లిక్కర్ స్కాంను బయటపెట్టేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. బెవరేజస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డిని అదుపులోకి తీసుకుని, కొన్ని కీలక పత్రాలను స్వాధీనం చేసినా, ఇంతవరకు సూత్రధారులు, పాత్రధారులు ఎవరన్న విషయంపై ఓ అంచనా చిక్కడం లేదంటున్నారు. అందుకే ఈ స్కాంలో అరెస్టుల ప్రక్రియ ఆలస్యమవుతోందని అంటున్నారు. ప్రస్తుతానికి అందరినీ అనుమానితులుగానే భావిస్తున్నారని, నిందితులుగా గుర్తించేందుకు అవసరమైన ప్రక్రియనే కొలిక్కి రావడం లేదని అంటున్నారు. రాజ్ కసిరెడ్డి విచారణకు వస్తేనే ఈ విషయంపై ఓ స్పష్టత వస్తుందని సిట్ అధికారులు భావించారని అంటున్నారు. అయితే ఆయన పరారీతో ఇప్పుడు ఎలా ముందడుగు వేయాలనేది సిట్ అధికారులు ఆలోచిస్తున్నారు. రాజ్ కసిరెడ్డిని అరెస్టు చేయడం ఒక్కటే వారి ముందున్న మార్గంగా చెబుతున్నారు. అయితే ప్రస్తుతం రాష్ట్రం విడిచి వెళ్లిపోయిన రాజ్ కసిరెడ్డి.. దేశం దాటిపోకుండా లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. అయితే ఆ నోటీసులు జారీ కాకముందే కూడా నడుస్తోంది.

# దారుణం.. మద్యం మత్తులో భార్యపై దాడి.. చివరికి ఏమైందంటే..

**సంగారెడ్డి:** ఇటీవల కాలంలో భార్యాభర్తల బంధం నీటి బుడగల మారిపోయింది. వేదమంత్రాల నడుమ నిండునూరేళ్లు కలిసి ఉంటామని ప్రమాణం చేస్తూ ఆ వాగ్దానాన్నే మరచిపోతున్నారు. చిన్నచిన్న విషయాలకే గొడవ పడుతూ సంసారాన్ని నాశనం చేసుకుంటున్నారు. వివాహేతర సంబంధాలతో కొందరు, క్షణికావేశంలో మరికొందరూ, ఆస్తుల కోసం ఇంకొందరు భార్యభర్తల బంధాన్ని తృణప్రాయంగా తెంపుకుంటున్నారు. మరికొందరు అయితే విపరీత ధోరణితో ఏకంగా భాగస్వామినే కడతేరుస్తున్నారు.తాజాగా అలాంటి ఘటనే సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పెద్ద కంజర్లలో చోటు చేసుకుంది. మత్తుకు బానిసైన ఓ వ్యక్తి తన భార్యను హతమార్చాడు. రమేశ్(32) అనే వ్యక్తికి పెద్దకంజర్ల గ్రామానికి చెందిన ప్రమీల(25)తో రెండేళ్ల క్రితం వివాహం అయ్యింది. కొనాళ్లపాటు బాగానే సాగిన వారి సంసారంలో మెల్లిగా కలతలు మ్మొదలయ్యాయి. రమేశ్ మత్తుకు బానిసయ్యాడు. కూలినాలి చేసుకుంటూ వచ్చిన కాస్త డబ్బులతో మద్యం తాగుతూ జల్సా చేసేవాడు. కుటుంబ పోషణ కోసం డబ్బులు అడిగితే ప్రమీలను కొట్టేవాడు. మరికొన్నాళ్లకు ఆమెను అనుమానించడం మ్మొదలుపెట్టాడు. భర్త వేధింపులు భరించలేని సదరు మహిళ చివరికి పుట్టింటికి వెళ్లిపోయింది.కొన్నాళ్లపాటు ఒంటరిగా జీవించిన రమేశ్‌కు మళ్లీ భార్య కావాలని అనిపించింది. దీంతో



పెద్దకంజర్ల గ్రామానికి చేరుకున్నాడు. తనతోపాటు రావాలని భార్యను కోరాడు. అయితే అందుకు ప్రమీల నిరాకరించింది. ప్రతి రోజూ తాగుతూ హింసించే భర్తతో ఉండలేనని తేల్చి చెప్పింది. మాటమాట పెరిగి వివాదం చెలరేగింది. దీంతో ప్రమీల తల్లి కవిత సైతం రమేశ్‌ను దూష ించింది. కోపంతో రగిలిపోయిన అతను పక్కనే ఉన్న రోకలిబండతో వారిపై దాడి చేశాడు. తొలుత భార్యపై దాడి చేయగా.. ఆమె తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. అడ్డుకోబోయిన అత్తపైనా దాడి తెగబడ్డాడు రమేశ్. దీంతో కవితకూ తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు ఘటనా తీసుకున్నారు.

# వైసీపీలో వింత పరిస్థితి.. నియోజకవర్గ సమన్వయకర్తలు కావలెను



**అమరావతి** :అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి వైసీపీలో తీవ్ర నిస్తేజాన్ని తీసుకువచ్చింది. 30 ఏళ్లు అధికారం గ్యారెంటీ అన్న కలలు కల్లలైపోవడంతో వైసీపీలో బాటమ్ టు టాప్ నేతలు అంతా డీలా పడ్డారు. అయితే ఎన్నికలు ముగిసిన పది నెలలకు నేతలు కాస్త తేరుకున్నట్లు కనిపిస్తున్నారు. ఇదే సమయంలో పార్టీ కూడా బలోపేతంపై దృష్టి పెట్టింది. పార్టీలో కీలకమైన రాజకీయ సలహాల మండలిని పునర్ వ్యవస్థీకరించింది. అధినేతకు రాజకీయ సలహాలిచ్చేందుకు ఏర్పాటు చేసిన పీఏసీలో దాదాపు 33 మందిని నియమించారు. ఇందులో అన్నివర్గాలు, ప్రాంతాల వారికి చోటివ్వడంతో తమ ఆలోచనలను పార్టీ దృష్టికి తీసుకువెళ్లే అవకాశం ఉందని కేడర్ భావిస్తోంది. అయితే ఈ మార్పుతో పాటు పార్టీ మరో కీలక నిర్ణయం తీసుకోవాలని సూచనలు వస్తున్నాయి.ఎన్నికలకు 175/175 టార్గెట్ గా వైసీపీ ప్రచారం చేసుకుంది. అయితే సీట్ల సాధన అటుంచితే.. ఇప్పుడు 175 నియోజకవర్గాల్లో సగానికి పైగా ఇన్చార్జిలు లేకపోవడంతో కేడర్ డీలాపడుతున్నారు. రాజీనామాలో కొన్నిచోట్ల, ఎన్నికలకు ముందు చేసిన మార్పులతో కొన్నిచోట్ల ఇన్చార్జిలు లేకపోయారని అంటున్నారు. చిలకలూరిపేట, ఒంగోలు వంటి కొన్ని నియోజకవర్గాల్లో ఇన్ చార్జులను నియమించినప్పటికీ, ఇంకా చాలా చోట్ల సమన్వకర్తలు లేరనే టాక్ వినిపిస్తోంది. ప్రధానంగా గత ఎన్నికలకు ముందు పార్టీ చేసిన మార్పులతో నియోజకవర్గాలు మారిన నేతలు.. అక్కడ ఉండలేక, వెనక్కి రాలేక సతమతమవుతున్నట్లు చెబుతున్నారు. ఎన్నికలకు ముందు సుమారు 80 నియోజకవర్గాల్లో మార్పులు చేశారు. ఇందులో కేవలం రెండు చోట్ల మాత్రమే గెలుపొందారు. సంతనూతలపాడులో తాటిపర్తి చంద్రశేఖర్, దర్శిలో బూచేపల్లి శివప్రసాద్ మాత్రమే ఎన్నికయ్యారు. దీంతో ఎన్నికల ముందు చేసిన ప్రయోగం విఫలమైందనే అభిప్రాయమే ఎక్కువగా ఉంది. అయితే ఇలా మార్చిన వారిని మళ్లీ సొంత స్థానాలకు పంపడంలో వైసీపీ ఆసక్తి చూపకపోవడంతో పార్టీ సమన్వయకర్తలు అందుబాటులో ఉండటం లేదని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం సగం నియోజకవర్గాలలో పార్టీ ఇన్చార్జులు పత్తాలేకపోవడంతో పార్టీ పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని అంటున్నారు. పార్టీ కార్యక్రమాలు కూడా నడవడం లేదని చెబుతున్నారు. ఎన్నికలకు ముందు కొత్త స్థానాలకు వెళ్లిన నేతలు అక్కడ ఎదురుగాలి వీయడంతో ఫలితాలు వచ్చాక మళ్లీ ఆ నియోజకవర్గాల వైపు కన్నెత్తి చూడలేదని అంటున్నారు. నేతలకు సంబంధం లేనిచోట, అసలు వారికి పరిచయం, అవగాహన లేనిచోటకు పంపడం, ఆ తర్వాత ఓటమితో నేతలు మళ్లీ ఆ నియోజకవర్గాల వైపు చూడటం లేదని చెబుతున్నారు. అదేసమయంలో రాజకీయాలకు కొత్తగా వచ్చివారిని కూడా కొన్ని నియోజకవర్గాలకు ఇన్ చార్జిలుగా నియమించారు. అలాంటివారు కూడా ఓటమి తర్వాత మళ్లీ పాలిటిక్స్ అన్న పేరు ఎత్తడం మానేశారు.ఈ పరిస్థితుల్లో ఇన్ చార్జిలను మార్చాలని కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. అయితే పార్టీ ఇంతవరకు ఈ సమస్యపై దృష్టి పెట్టలేదని అంటున్నారు. దీంతో హైకమాండ్ ఆలోచన ఏంటో అంతుబట్టడం లేదని ఆవేదన చెందుతున్నారు. మరో ఏడాదిలో స్థానిక ఎన్నికలు జరగనున్నాయని, బలమైన కూటమి ప్రభుత్వాన్ని ఢీకొట్టాలంటే సమర్థులైన ఇన్ చార్జులు ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం చాలా నియోజకవర్గాల్లో స్థానికేతర నేతలు ఉండటంతో స్థానిక ఎన్నికలను ఎదుర్కోవడం సవాలే అంటున్నారు. ఈ పరిస్థితులను పార్టీ ఎలా చక్కదిద్దుతుందో చూడాల్సివుందని అంటున్నారు.

# అమరావతి జోష్ అంతా ఇంతా కాదు.. కాదన్నవారే వస్తున్నారే



**అమరావతి:**ఏపీ రాజధాని అమరావతి విషయంలో జోష్ మరింత పెరిగింది. నిజానికి ఒకప్పుడు రాజధాని విషయాన్ని పక్కన పెట్టిన ఆర్థిక సంస్థలు కూడా ఇప్పుడు క్యూ కడుతున్నాయి. రాష్ట్రంలో కూటమి సర్కారు వచ్చిన దరిమిలా.. ఆర్థికంగా గూడగట్టి అయినా.. వచ్చే ఎన్నికల లోపే.. రాజధాని అమరావతిని పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. దీనికి సంబంధించి కేంద్రం నుంచి ఆర్థికరూపంలో కొంత వెసులుబాటు వచ్చింది. ప్రపంచ బ్యాంకు కూడా పరమితులతో కూడిన రుణాన్ని అందించేందుకు రెడీ అయింది.దీంతో పాటు ఆసియా అభివృద్ధి బ్యాంకు కూడా.. రాజధానికి రుణం అందించేందుకు రెడీ అయింది. ఇలా మొత్తంగా.. రాజధానిని కొంత మేరకు ప్రారంభించేందుకు ఆయా సంస్థలు రుణాలు అందించాయి. అయి తే.. అనుకున్న లక్ష్యం చేరేందుకు.. ఇవి మాత్రమే సరిపోయే పరిస్థితిలేదు. ఈ నేపథ్యంలో చంద్రబాబు ప్రభుత్వం మరిన్ని మార్గాలను అన్వేషించడం ప్రారంభించింది. ఈ క్రమంలో కొందరు పిలిస్తే వచ్చారు. మరికొందరు పిలవకుండానే వస్తున్నారు.ఈ నేపథ్యంలో తాజాగా మరికొన్ని దేశీయ బ్యాంకులు కూడా.. అమరావతికి రుణాలు ఇచ్చేందుకు ముం దుకు రావడం గమనార్హం. వీటిలో జర్మనీ బ్యాంక్ కేఎఫ్‌డబ్ల్యూ రూ.5 వేల కోట్లు ఇచ్చేందుకు సిద్ధమైంది. ఇది ఊహించని పరిణామం. అదేవిధంగా దేశీయ బ్యాంకులు ఇండియన్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, ఎస్‌బీఐల కన్సార్షియం(ఉమ్మడిగా) కూడా రాజధాని నిర్మాణానికి నిధులు ఇచ్చేందుకు ముందుకు వచ్చా యి. అలాగే.. ఇతర ఆర్థిక సంస్థలు కూడా..రుణాలు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేయడం గమనార్హం.పరుగులు ఖాయం..ప్రస్తుతం రాజధాని నిర్మాణానికి అవసరమైన సంపూర్ణ నిధులు అందడంతో.. పనులు వేగంగా ముందుకు సాగేందుకు అవకాశం ఏర్పడింది. ఈ నెల 15-20 మధ్య ప్రధాని నరేంద్ర మోడీని పిలిచి.. శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని సర్కారు భావిస్తోంది. అన్నీ అనుకున్నట్టుగా జరిగితే.. ఈ క్రతువు నిర్వి ఘ్నంగా ముందుకు సాగనుంది. తద్వారా వచ్చే మూడేళ్లలోనే రాజధాని నిర్మాణం పూర్తయ్యే అవకాశం ఉంది.

# జవహర్‌కు బాబు గ్రీన్ సిగ్నల్.. తెరవెనక ఏం జరిగింది

**గుంటూరు:**టీడీపీ మాజీ మంత్రి, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కొత్తపల్లి శ్యామ్యూల్ జవహర్‌కు సీఎం, టీడీపీ అధినే త చంద్రబాబు నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిందని తెలుస్తోంది. గత ఎన్నికల్లో టికెట్ త్యాగం చేసిన జవహర్.. కొన్నాళ్లుగా మౌనంగా ఉన్నారు. గతంలో ఆయన మంత్రిగా ఉన్న సమయంలో ఆయన పార్టీ తరఫున , ప్రభుత్వం తరఫున బలమైన గళం వినిపించారు. ముఖ్యంగా వైసీపీలోని ఎస్సీ నాయకులు చేసే విమర్శలకు బలమైన కౌంటర్లు కూడా ఇచ్చారు.అయితే.. గత ఎన్నికల్లో ఆయనకు టికెట్ దక్కని దరిమిలా.. జవహర్ మౌనంగా ఉంటున్నారు. పైగా.. ఆ యన సొంత నియోజకవర్గం తిరువూరులోనే ఏదో పొరుగు నేతను చూస్తున్నట్టుగా చూస్తున్నారన్న విమ ర్శలు కూడా ఉన్నాయి. తిరువూరు నియోజకవర్గం నుంచి 2019లో పోటీ చేసిన జవహర్.. ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కానీ, ఆయన ఓడిపోయారు. ఇక, 2024కు వచ్చే సరికి ఆయన గ్రాఫ్



పెరిగినప్పటికీ.. గుంటూరు జిల్లాకు చెందిన కొలికపూడి శ్రీనివాసరావును చంద్రబాబు ఎంచుకున్నారు.ఈ క్రమంలో నామినేషన్ల ఘట్టానికి ముందు అనూహ్యంగా కొలిక పూడికి ఇక్కడి టికెట్ ఇచ్చారు. దీంతో జవహర్ హర్ట్ అయ్యారు. ఇక, అప్పటి నుంచి ఆయన పార్టీ కార్యాలయానికి కూడా రావడం తగ్గించారు. అయితే.. చంద్రబాబు పెట్టుకున్న ఆశలు.. ఆయన వ్యూహాలను కొలిక పూడి ఛిద్రం చేశారన్న చర్చ పార్టీలో ఉంది. దీంతో చంద్రబాబు మరోసారి జవహర్ వైపు చూస్తున్నారు. తాజాగా దేవినేని ఉమా కుమారుడి ఫంక్షన్ లోనే జవహర్‌తో చంద్రబాబు చర్చించినట్టు తెలిసింది.నియోజకవర్గంలో యాక్టివ్ కావాలని.. ప్రజల సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని.. ఆయన జవహర్ కు సూచించినట్టు సమాచారం. అంతేకాదు.. ఏ అవసరం వచ్చినా.. నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కూడా.. చంద్రబాబు చెప్పినట్టు తెలిసింది. దీంతో జవహర్ మళ్లీ యాక్టివ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటి వరకు జవహర్ సుప్తచేతనావస్థలో ఉండడం.. కొలిక పూడి వివాదాలకు కేంద్రంగా మారడంతో వైసీపీ పుంజుకునే పరిస్థితి వచ్చింది. దీనికి అడ్డుకట్ట వేస్తూ.. ఉభయ కుశలోపరి అన్నట్టుగా చంద్రబాబు తీసుకున్న నిర్ణయం.. తిరువూరు టీడీపీలో జోష్ నింపుతోంది.

# అభిమానుల హృదయాలను గెలుచుకున్న విజయ్ గారి నిరాడంబరత

**చెన్నై** :తమిళ సూపర్ స్టార్ విజయ్ మరోసారి తన నిరాడంబరతతో అభిమా నుల హృద యాలను గెలుచుకున్నారు. అంబేద్కర్ జయ ంతి సందర్భంగా ఆయన చేసిన ఒక సాధార ణమైన పని ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తమిళగ వెట్రి కళగం పార్టీ అధ్యక్షుడు అయిన విజయ్, చెన్నైలోని పల్లవక్కంలో



ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి నివాళులర్పించడానికి ఎలాంటి హంగులు లేకుండా ఒక సాధారణమైన కారులో వచ్చారు. ఆయన వెంట పెద్దగా హడావుడి లేదు, కేవలం కొద్దిమంది సన్నిహితులు మాత్రమే ఉన్నారు.విజయ్ స్వయంగా విగ్రహానికి పూలమాల సమర్పించి, చేతులు జోడించి అంబేద్కర్ గారికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ దృశ్యం అక్కడున్న వారిని ఎంతగానో ఆకట్టుకుంది. ఒక పెద్ద సినీ నటుడు, రాజకీయ నాయకుడు అయి ఉండి కూడా ఇంత సాధారణంగా రావడం చూసి అభిమానులు ఆశ్చర్యపోయారు.ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. విజయ్ గారి నిరాడంబరతను చూసి అభిమానులు ముగ్ధులవుతున్నారు. "ఇంత పెద్ద స్టార్ అయి ఉండి కూడా ఎంతో సింపుల్‌గా ఉండటం ఆయన గొప్పతనాన్ని తెలియజేస్తుంది" అంటూ కామెంట్లు పెడుతున్నారు. మరికొందరు "సామాన్యుడిలా వచ్చి అంబేద్కర్ గారికి నివాళులర్పించడం ఆయన మంచి మనసుకు నిదర్శనం" అని కొనియాడుతున్నారు.

విజయ్ గారి సింప్లిసిటీని మెచ్చుకుంటూ అభిమానులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఆయన చేస్తున్న ఈ సాధారణమైన పనులు ఆయనపై మరింత అభిమానాన్ని పెంచుతున్నాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. భవిష్యత్తులోనూ విజయ్ గారు ఇలాగే ప్రజల మనిషిగా ఉంటారని అభిమానులు ఆశిస్తున్నారు.

# ఏపీ పాలిటిక్స్‌లో కొత్తా దేవుడండీ.. ఏపీకి కొత్త నేత ఏబీవీ



**అమరావతి:**రాష్ట్రంలో కొత్త రాజకీయ నేత రానున్నారు. తానే స్వయంగా ప్రకటించినట్టు ఇప్పటికే ఆయన రాజకీయాల్లోకి వచ్చేసే ఉంటారు. ఆయనే ఏపీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్, కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఆలూరి బాల వెంకటేశ్వరరావు ఉరఫ్ ఏబీ వెంకటేశ్వర రావు. దీంతో ఏపీలో ఆయనపర్వం ప్రారంభం కానుంది. వస్తూ వస్తూనే ఆయన ఏం చేస్తారన్నది పక్కన పెడితే.. లక్ష్యం-కార్యం.. అన్నీ ఆయన మాటల్లోనే స్పష్టంగా కనిపించాయి. జగన్-జగన్-జగన్ ఈ మూడు నినాదాలతోనే ఆయన రానున్నారు. జగన్ కేంద్రంగా పోరాటం చేసేందుకు ప్రత్యేకంగా ఆయన రంగంలోకి దిగుతున్న సంకేతాలు ఇచ్చేశారు.ప్రస్తుతం ఏబీవీ ఏ పార్టీలో చేరనున్నారు? అనేది కూడా ఆసక్తిగానే ఉంది. ప్రస్తుతం ఉన్న అంచనాల ప్రకారం.. అయితే, టీడీపీ, లేకపోతే జనసేన ఈ రెండు పార్టీల్లోనే ఏబీవీకి స్వేచ్ఛ, ఇతరత్రా అవకాశాలు కనిపిస్తున్నాయి. పైగా.. ఆయన ఎంచుకున్న లక్ష్యం కూడా.. నెరవేరాలంటే..(జగన్‌ను ఢీకొట్టే వ్యూహం) ఆయన ఈ రెండు పార్టీలకు మినహా బీజేపీలో చేరితే అయ్యే పనికాదు.ఇక, ఏబీవీ చెప్పిన సారాంశం ప్రకారం.. ఆయన జగన్ అక్రమాలను, అవినీతిని, వైసీపీ ఏలుబడిలో జరిగిన దుర్మార్గాలను వెలికి.. తీస్తానని చెబుతున్నారు. ఇప్పటి వరకు టీడీపీ ప్రభుత్వం కూడా.. ఇదే చేసిన దరిమిలా.. ఆయన ఏం చేస్తారన్నది చూడాలి.అయితే.. ఏబీవీ ద్వారా.. జగన్‌పై నిరంతరం.. గతంలో రఘురామకృష్ణరాజు మాదిరిగా యుద్ధం చేసే అవకాశం ఉంటుందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. గతంలో రఘురామ కూడా.. నిరంతరం ... జగన్ తప్పులు ఎత్తి చూపుతూ.. సోషల్ మీడియా సహా.. ఇతర ప్రధాన మీడియాల్లోనూ చర్చలకు వచ్చారు. ఇప్పుడు ఏబీవీ కూడా అదే పాత్రను దాదాపు పోషించే అవకాశం ఉంటుంది. ఇక, చట్టసభల్లోకి అడుగు పెడతారా? పెట్టరా? అనేది ఆయన చేరే పార్టీని బట్టి.. ఆయన వేసే అడుగులను బట్టి ఉంటుంది. ఇప్పటికిప్పుడు ఈ విషయంపై తేల్చే పరిస్థితి లేదు.కానీ, జగన్ కేంద్రంగా రాజకీయాలు చేయాలని అనుకుంటున్న నేపథ్యంలో ఏబీవీ పాత్రను హైలెట్ చేసేందుకు మీడియా కూడా సిద్ధంగానే ఉంటుంది. సో.. ఆయన పాత్ర పరిమితం కాదు.. అపరిమితమనే చెప్పాలి. అయితే.. ఇలాంటి వారిని జగన్ చాలా మందే చూశారంటూ..ఏబీవీ ప్రకటన తర్వాత.. వైసీపీ నుంచి విసుర్లు వచ్చాయి. జగన్ ఇలాంటి వారితోనే కాదు.. ఎంతో మందితో పోరాడిన ధీశాలి అంటూ.. మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యానించేశారు. సో.. వైసీపీ కూడా రెడీ అయిపోయింది. ఇక, రాజకీయంగా చూసుకుంటే..ఏబీవీని అనుసరించేవారు ఎవరు? ఆయన విధానాలతో పొసిగేది ఎవరికి అనేది తేలాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఏబీవీ రాక మాత్రం ఖాయమైనా.. ఆయన ఎంచుకు పంథాలో ఎంత దూరం వెళ్తారు? ఎలా విజయం దక్కించుకుంటారన్నది మాత్రం చూడాలి.

# కారుమూరిని తిట్టేందుకు ఇన్ని బూతులు వాడాలా వర్మగారు



**పశ్చిమగోదావరి:**ఒకరు తప్పు చేశారని వేలెత్తి చూపే వేళ.. మాటలు అనే వారు అదే తప్పు చేయకుండా ఉండాలి. నువ్వు ఒకటంటే నేను రెండు అంటా? అంటూ విరుచుకుపడటంలో అర్థం లేదు. నేతల మాటల మీద విమర్శలు పెరుగుతూ.. గౌరవప్రద రాజకీయాల దిశగా ఏపీలో అడుగులు పడాలని ఆశించే వారి సంఖ్య పెరుగుతోంది. ఇలాంటి వేళ.. కొందరు నేతలు ఇష్టారాజ్యంగా విర్రవీగుతున్న వేళ.. వారిని సంస్కారవంతమైన భాషలో కౌంటర్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. అందుకు భిన్నంగా నోటికి వచ్చినట్లుగా తిట్టే నేతను.. అంతకు రెట్టింపు స్థాయిలో తిట్టేయటంలో అర్థం లేదు.తాజాగా అలాంటి పనే చేసి అందరిని విస్మయానికి గురి చేస్తున్నారు కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాసవర్మ. పెద్ద మనిషిగా ఉన్న ఆయన నోటి నుంచి తాజాగా వచ్చిన మాటల్ని తప్పు పడుతున్నారు. మాజీ మంత్రి, వైసీపీ నేత కారుమూరి నాగేశ్వరరావుపై మాటల దాడి చేశారు. మాజీ మంత్రి కారుమూరి మాటలు ఎలా ఉంటాయో తెలిసిందే. ఆయన్ను తప్పు పట్టే క్రమంలో.. వర్మ సైతం అలాంటి భాషను ఎంచుకోవటంలో అర్థం లేదు.తాజాగా పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలిలో ఆదివారం పలు డెవలప్ మెంట్ పనుల్లో పాల్గొన్న ఆయన కారుమూరి నాగేశ్వరరావుపై తీవ్ర వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు. "ఎర్రిపప్ప కారుమూరి తణుకు మున్సిపాలిటీలో వందల కోట్లు టీడీఆర్ నిధులు స్కామ్ చేశాడు. ఈ పిచ్చి నా.. కొ.. త్వరలో జైలుకు వెళ్లి చిప్ప కూడా తింటాడు' అని ఒక సందర్భంలో మరో సందర్భంలో.. 'ఎర్రిపప్పకారుమూరి.. నీ నాలుక కోసేస్తాం. కాళ్లు చేతులు నరికేస్తాం. అన్నీ మూసుకుని ఇంట్లో కూర్చో' అంటూ ఇష్టారాజ్యంగా చేసిన వ్యాఖ్యల్ని తప్పు పడుతున్నారు.కారుమూరితో పాటు వైసీపీ సీనియర్ నేతలు కొడాలి నాని.. పేర్ని నాని.. అనిల్ కుమార్ యాదవ్.. అంబటి రాంబాబు.. సిదిరి అప్పలరాజు పైనా విరుచుకుపడ్డారు. కేంద్ర సహాయ మంత్రి హోదాలో ఉండి.. ఈ తరహా భాషను ఉపయోగించటాన్ని తప్పు పడుతున్నారు.

# గ్రూప్ 1 పరీక్షల్లో భారతదేశ చరిత్రలోనే అతి పెద్ద స్కామ్

**హుజురాబాద్** :హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు గ్రూప్ వన్ రిక్రూట్మెంట్ విషయం పైన తెలంగాణ భవన్ లో నిర్వహించిన ప్రెస్మీట్లో ఆయన షాకింగ్ కామెంట్స్ చేశారు. తెలంగాణ గ్రూప్ 1 పరీక్షలలో భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద స్కాం జరిగిందని ఆయన ఆరోపించారు. గ్రూప్ వన్ మెయిన్స్ కు ఒక హాల్ టికెట్, ప్రిలిమ్స్ కు మరొక హాల్ టికెట్ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు.పరీక్ష రాయకుండానే పదిమందికి ఫలితాలు: పాడి కౌశిక్ రెడ్డి ఆరోపణఅంతేకాదు పరీక్ష రాసింది 21,093 మంది అయితే ఫలితాలు 21 వేల 103 మందికి ఇచ్చారని, పరీక్ష రాయకుండానే పదిమందికి ఫలితాలు ఎలా ఇచ్చారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. హాల్ టికెట్ పక్కపక్కనే ఉన్న 654 మందికి ఒకే మార్కులు వచ్చాయని, ఇది ఎలా సాధ్యమో చెప్పాలని ఆయన నిలదీశారు. ప్రొఫెసర్ల తో ఎందుకు వీటిని కరెక్షన్ చేయించలేదు చెప్పాలని ఆయన ప్రశ్నించారు.ఇదే సమయంలో పలు అనుమానాలను వ్యక్తం చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సెంటర్ నెంబర్ 19 లో పరీక్ష రాసిన మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ కోడలుకు 206 ర్యాంకు వచ్చిందని, ఎస్టీలలో ఈమెకు ఫస్ట్ ర్యాంకు వచ్చిందని, ఇక ఈ వ్యవహారం పైన తనకు అనుమానం ఉందని ఆయన అన్నారు . పేపర్ కరెక్షన్ లో తప్పులు.. ఇదే ఉదాహరణఇక పూజిత రెడ్డి అనే అమ్మాయి పరీక్ష రాయగా ఆమెకు 483 మార్కులు వచ్చాయని, ఆమె రీకౌంటింగ్ పెట్టుకుంటే 423 మార్కులు వచ్చాయని పేర్కొన్నారు. రీకౌంటింగ్ చేస్తే 60 మార్కులు తగ్గాయని, అంత వ్యత్యాసం ఎలా ఉంటుంది అంటూ పాడి కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. ఒక పేపర్ కరెక్షన్ లో ఎన్ని తప్పులు ఉన్నాయో ఈ వ్యవహారంతో అర్థమవుతుందని ఆయన పేర్కొన్నారు.గ్రూప్ 1 పరీక్షల స్కాం పై సిబిఐ ఎంక్వయిరీ వెయ్యాలిఇక గ్రూప్ వన్ పరీక్షల స్కాం పైన జుడిషియల్ ఎంక్వయిరీ లేదా సిబిఐ ఎంక్వయిరీ వేయాలని ఆయన డిమాండ్ చేశారు.



గ్రూప్ వన్ లో కోట్ల రూపాయల స్కామ్ జరిగిందని దీనిని వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వ హయాంలో ఏదైనా పేపర్ లీక్ జరిగితే వెంటనే రద్దు చేశామని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అలాంటిదేమీ చేయడం లేదని పేర్కొన్నారు.బండి సంజయ్ కు సవాల్ఒక గ్రూప్ వన్ పరీక్షలలో జరిగిన అవకతవకల పైన బిజెపి ఎందుకు మాట్లాడటం లేదో చెప్పాలని పాడి కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ దీనిపైన విచారణ జరిపించాలంటూ ఆయన బండి సంజయ్ కు సవాల్ విసిరారు. ఇక ఇదే సమయంలో ఎన్నికలకు ముందు చెప్పిన జాబ్ క్యాలెండర్ ఏమైంది అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు.విద్యార్థులకు జాబ్ క్యాలెండర్లు చూపించిన రాహుల్ గాంధీ, కోదండరామ్ ఇప్పుడు ఎక్కడికి వెళ్లారో చెప్పాలని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో బిజెపి, కాంగ్రెస్ మ్యాచ్ ఫిక్సింగ్ చేశారని మండిపడ్డారు. ఇక గ్రూప్ వన్ పరీక్షలపైన నేను వ్యాఖ్యలు చేసినందుకు తనను అరెస్టు చేస్తారని, తనపైన కేసు పెడతారని, పొద్దున్నే తన ఇంటికి పోలీసులు వస్తారని, అయినా భయపడేది లేదని చేశారు.

# బుమ్రానే వణికించాడు భయ్యా.. కరుణ్ నాయర్ దెబ్బకు ముంబై దిమ్మదిరిగిపోయింది




ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఆదివారం ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్ లో ఢిల్లీ బ్యాటర్ కరుణ్ నాయర్ అద్భుతంగా ఐపీఎల్ లోకి రీఎంట్రీ ఇచ్చాడు. అతను కేవలం 22 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. మరీ ముఖ్యంగా ప్రపంచంలోని టాప్ బౌలర్ గా కొనసాగుతున్న స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్ ను టార్గెట్ చేసి సిక్సర్ల మోత మోగించాడు. బుమ్రాతో పాటు ముంబై ఇండియన్స్ ఇతర బౌలర్లను చెగుడు ఆడుకున్నాడు. పవర్ ప్లే చివరి ఓవర్ లో జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్ పై అటాక్ చేస్తూ సిక్సర్లు, ఫోర్లు బాదాడు. అతని అద్భుతమైన ఆటను చూసి ప్రేక్షకులతో పాటు ముంబై కెప్టెన్ హార్దిక్ పాండ్యా కూడా చప్పట్లుకొట్టారు. 206 పరుగుల బిగ్ టార్గెట్ తో బరిలోకి దిగిన డీసీ తొలి బంతికే వికెట్ కోల్పోయింది. కానీ 2022 తర్వాత తొలి ఐపీఎల్ మ్యాచ్ ఆడుతున్న కరుణ్ నాయర్ అభిషేక్ పోరెల్ తో కలిసి దుమ్మురేపే ఇన్నింగ్స్ ను ఆడారు. ఈ జోడీ ఐదు ఓవర్లలోనే యాభై పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. అభిషేక్ నాయర్ 40 బంతుల్లో 12 ఫోర్లు, 5 సిక్సర్లతో 89 పరుగుల ఇన్నింగ్స్ ను ఆడాడు. ఈ సమయంలో అతను 222 స్ట్రైక్ రేటుతో బ్యాటింగ్ చేశాడు. పవర్ ప్లే లోనే హాఫ్ సెంచరీ కొట్టాడు. డీసీ తరఫున పవర్ ప్లే లో హాఫ్ సెంచరీ కొట్టిన ప్లేయర్ల వివరాలు గమనిస్తే.. జేక్ ఫ్రేజర్ మెక్ గుర్క్ 2024లో ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్ లో 24 బంతుల్లోనే 78 పరుగుల ఇన్నింగ్స్ ను ఆడాడు. అలాగే, అదే ఏడాది రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన మ్యాచ్ లో కేవలం 20 బంతుల్లో 50 పరుగుల ఇన్నింగ్స్ ను ఆడాడు. ఈ మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ పై కరుణ్ నాయర్ 22 బంతుల్లోనే తన హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. ఆరో ఓవర్ లో బుమ్రా తన రెండో ఓవర్ బౌలింగ్ చేయడానికి వచ్చాడు. ఆ సమయంలో కరుణ్ నాయర్ 32 పరుగులతో క్రీజులో ఉన్నాడు. బుమ్రా వేసిన తొలి బంతిని సిక్సర్ కొట్టాడు. ఆ తర్వాత బౌండరీతో ఆ తర్వాత మరో సిక్స్ కొట్టాడు. చివరి బంతికి మరో రెండు పరుగులు కొట్టి కేవలం 22 బంతుల్లోనే కరుణ్ నాయర్ ఐపీఎల్ హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. బుమ్రా ఓవర్ లో ఏకంగా 18 పరుగులు రాబట్టాడు. ఫ్రేజర్–మెక్ గుర్క్ తర్వాత పవర్ ప్లేలో హాఫ్ సెంచరీ సాధించిన రెండో డీసీ బ్యాట్స్ మన్ గా నిలిచాడు. బుమ్రా ఓవర్ చివరి బంతికి కరుణ్ నాయర్ 2 పరుగులు తీస్తున్న సమయంలో అతన్ని తాకాడు. అప్పుడు ఇద్దరు వాగ్వాదానికి దిగారు. కరుణ్ క్షమాపణలు చెప్పినా బుమ్రా అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఇది వైరల్ గా మారింది. చివరికి 12వ ఓవర్లో 89 పరుగుల వద్ద కరుణ్ నాయర్ ను మిచెల్ సాంట్నర్ ఔట్ చేశాడు. 40 బంతుల్లో 5 సిక్సర్లు, 12 ఫోర్లతో తన ఇన్నింగ్స్ ను కొనసాగించాడు. పోరెల్ (25 బంతుల్లో 33)తో కలిసి తొలి వికెట్ కు 119 పరుగుల భాగస్వామ్యం ఏర్పడేలా చేశాడు. అంతకుముందు తిలక్ వర్మ 33 బంతుల్లో 59 పరుగులు చేసి పరుగులు చేసింది.

# హ్యాట్రిక్ రనౌట్.. ఢిల్లీని దెబ్బకొట్టిన కర్ణ్ శర్మ.. క్యాపిటల్స్ అడ్డాలో ముంబై ఇండియన్స్ గెలుపు




ఐపీఎల్ 2025లో ముంబై ఇండియన్స్ మళ్లీ విన్నింగ్ ట్రాక్ లోకి వచ్చింది. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడిన తర్వాత ముంబైకి లక్ కలిసివచ్చింది. దాదాపు ఓడిపోయేలా కనిపించిన ఈ మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ సొంత మైదానంలో ముంబై విజయం సాధించింది. ఢిల్లీ బ్యాట్స్‌మెన్ అనవసరంగా రన్ కోసం పరుగెత్తి హ్యాట్రిక్ రనౌట్‌లతో మ్యాచ్‌ను కోల్పోయారు. ముంబై జట్టు ఢిల్లీని ఒక ఓవర్ ముందుగానే ఆలౌట్ చేసి 12 పరుగుల తేడాతో మ్యాచ్ గెలిచింది. దీంతో ఐపీఎల్ 2025లో అక్షర్ పటేల్ కెప్టెన్సీలోని ఢిల్లీ క్యాపిటల్స్ తొలి ఓటమిని చవిచూసింది. ఇప్పటివరకు ఈ సీజన్ లో ఢిల్లీ జట్టు విజయాల ఊపు మీద ఉంది. ఈ మ్యాచ్‌లో కూడా ఢిల్లీ జట్టు విజయానికి దగ్గరగా వచ్చింది కానీ, 19వ ఓవర్ లో హ్యాట్రిక్ రనౌట్లతో మ్యాచ్ ను కోల్పోయింది. ఆరంభంలో అదరిపోయేలా దంచికొట్టిన ఢిల్లీ క్యాపిటల్స్ చివరి 64 పరుగుల సమయంలో 9 వికెట్లు కోల్పోయింది. ఈ మ్యాచ్ లో ఢిల్లీ జట్టు తమ సొంత మైదానంలో టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. ముంబై టాప్ ఆర్డర్ అద్భుతంగా బ్యాటింగ్ చేసింది. ర్యాన్ రికెల్టన్ 41, సూర్యకుమార్ యాదవ్ 40, తిలక్ వర్మ 59 పరుగులు చేయగా, నమన్ ధీర్ కూడా 38 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. వీరి మంచి ఇన్నింగ్స్‌లతో ముంబై టీమ్ 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 205 పరుగులు చేసింది. 206 పరుగుల బిగ్ టార్గెట్ తో సెకండ్ బ్యాటింగ్ మొదలుపెట్టిన ఢిల్లీ క్యాపిటల్స్ కు ఫస్ట్ బాల్ కే బిగ్ షాక్ తగిలింది. ఓపెనర్ మెగ్ తొలి బంతికి బౌల్డ్ అయ్యాడు. కానీ, రెండవ వికెట్ 119 పరుగుల అద్భుతమైన భాగస్వామ్యం లభించింది. చాలా కాలం తర్వాత ఐపీఎల్ ఆడుతున్న కరుణ్ నాయర్ ధనాధన్ ఇన్నింగ్స్ తో ముంబై బౌలింగ్ ను దంచికొట్టాడు. 40 బంతుల్లో 89 పరుగుల సూపర్ ఇన్నింగ్స్ ఆడాడు. అయితే, ఎప్పుడైతే అతను అవుట్ అయ్యాడో.. ఆ తర్వాత ఢిల్లి వికెట్లు కోల్పోతూనే ఉంది. 9 బంతుల్లో 15 పరుగులు అవసరమైనప్పుడు, హ్యాట్రిక్ రనౌట్లతో ఆలౌట్ అయి మ్యాచ్ ను కోల్పోయింది. 18వ ఓవర్ నాలుగో బంతికి అశుతోష్ శర్మ ఔటయ్యాడు, ఆ తర్వాత కుల్దీప్, మోహిత్ శర్మ కూడా రనౌట్ అయ్యారు. ఢిల్లీ క్యాపిటల్స్ 19 ఓవర్లలో 193 పరుగులు చేసి అన్ని వికెట్లు కోల్పోయింది. దీంతో ముంబై జట్టు 12 పరుగుల తేడాతో విజయం సాధించింది.
కీలక సమయంలో 3 వికెట్లు తీసుకుని కర్ణ్ శర్మ ముంబై ఇండియన్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. మిచెల్ సాంట్నర్ 2 వికెట్లు పడగొట్టాడు. ఈ గెలుపుతో ముంబై ఇండియన్స్ ఐపీఎల్ 2025 పాయింట్ల పట్టికలో 7వ స్థానంలోకి చేరింది. ఢిల్లీ క్యాపిటల్స్ రెండో స్థానంలో ఉంది.

# రారా చూసుకుందాం ఢిల్లీ ఆటగాడిపై దూసుకెళ్లిన బుమ్రా




ఆదివారం ఢిల్లీ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్, ముంబై ఇండియన్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ ఘన విజయం సాధించింది. టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. ముంబై ఇండియన్స్ 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 205 పరుగులు చేసింది. తిలక్ వర్మ అత్యధికంగా 59 పరుగులు (33 బంతుల్లో, 6 ఫోర్లు, 3 సిక్సర్లు) చేశాడు. రయాన్ (41), సూర్యకుమార్ యాదవ్ (40), నామన్ ధీర్ (38లి) విలువైన పరుగులు చేశారు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో కుల్దీప్ యాదవ్, విప్రాజ్ నిగమ్ చెరో 2 వికెట్లు తీశారు. ఢిల్లీ క్యాపిటల్స్ 19 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 193 పరుగులు చేసింది. కరుణ్ నాయర్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అతను కేవలం 40 బంతుల్లో 89 పరుగులు (12 ఫోర్లు, 5 సిక్సర్లు) చేశాడు. అభిషేక్ పోరెల్ (33), కెఎల్ రాహుల్ (15) కొంత సహకారం అందించారు. ముంబై ఇండియన్స్ బౌలర్లలో కర్ణ్ శర్మ 3 వికెట్లు, మిచెల్ సాంట్నర్ 2 వికెట్లు తీశారు. ఢిల్లీ క్యాపిటల్స్ ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ చేతిలో 12 పరుగుల తేడాతో ఓడిపోయింది. అయితే ఈ మ్యాచ్‌లో అనూహ్య సంఘటన చోటు చేసుకుంది. బుమ్రా, కరుణ్ నాయర్‌ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కరుణ్ నాయర్ పరుగులు తీస్తున్న క్రమంలో, నాన్–స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న బుమ్రాను ఢీకొట్టాడు. ఇది ప్రమాదవశాత్తు జరిగినట్లుంది, కానీ బుమ్రా దీనిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఢీకొన్న తర్వాత, బుమ్రా కరుణ్ నాయర్‌తో వాగ్వాదానికి దిగాడు. కరుణ్ నాయర్ క్షమాపణ చెప్పడానికి ప్రయత్నించినప్పటికీ, బుమ్రా శాంతించలేదు. పరిస్థితిని చక్కదిద్దడానికి ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా జోక్యం చేసుకున్నాడు. కరుణ్ నాయర్‌తో మాట్లాడి వివాదానికి ముగింపు పలికాడు. ఈ సంఘటన జరుగుతున్నప్పుడు, ముంబై ఇండియన్స్ ఆటగాడు రోహిత్ శర్మ వెనుక నుండి నవ్వుతూ, వ్యంగ్యంగా తల ఊపుతూ కనిపించాడు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. బుమ్రా ఆగ్రహానికి ప్రధాన కారణం కరుణ్ నాయర్ తన బౌలింగ్‌లో భారీగా పరుగులు చేయడమేనని కొందరు భావిస్తున్నారు. నాయర్ ఒక ఓవర్‌లో బుమ్రా బౌలింగ్‌లో రెండు సిక్సర్లు, ఒక ఫోర్‌తో సహా 18 పరుగులు రాబట్టాడు. దాన్ని తట్టుకోలేని బుమ్రా ఇలా తన ఆవేశాన్ని వెళ్లకక్కాడని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. కరుణ్ నాయర్ చాలా కాలం తర్వాత ఆడుతున్నాడు మరియు ఈ మ్యాచ్‌లో అద్భుతమైన బ్యాటింగ్ చేశాడు. అతను కేవలం 40 బంతుల్లో 89 పరుగులు చేశాడు. అతను అవుట్ కావడంతో ఢిల్లీ ఓటమి పాలైంది.

# చెన్నై లఖ్‌నవూ.. ఇరు జట్లలో కీలక ఆటగాళ్లపై ఓ లుక్కేయండి




తాజా ఐపీఎల్‌తొలి స్టేజ్ ముగింపు (ఏడు మ్యాచ్‌లు) దశకు చేరుకుంటున్న దశలో చెన్నై పరాజయాలతో సతమవుతుంటే, లఖ్‌నవూ ఆత్మవిశ్వాస్వంతో దూసుకెళ్తోంది. ఇప్పటివరకు ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో ఐదింట్లో ఓటమి పాలైన చెన్నై పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో ఉంది. మరోవైపు ఇప్పటివరకు జరిగిన ఆరు మ్యాచ్‌ల్లో నాలుగింట్లో గెలిచి పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో ఉంది. ఈ మ్యాచ్‌లో లఖ్‌నవూ గెలిస్తే పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. ఈ మ్యాచ్‌లో ధోనీ సేన గెలిస్తే ప్లే ఆఫ్స్ అవకాశాలు సజీవంగా ఉంటాయి. లఖ్‌నవూలోని ఏకనా స్టేడియంలో ఈ రోజు (ఏప్రిల్ 14) లఖ్‌నవూ, చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య మ్యాచ్ జరగబోతోంది. టోర్నీ ప్రారంభానికి ముందు అటు బ్యాటింగ్, ఇటు స్పిన్, మరోవైపు పేస్ అటాక్ పరంగా చూస్తే చెన్నై జట్టు సమతూకంగా కనిపించింది. అంచనాలకు తగినట్టుగానే తమ తొలి మ్యాచ్‌లో ముంబైని చిత్తు చేసింది. అయితే ఆ తర్వాత పరిస్థితి మారింది. వరుసగా ఐదు మ్యాచ్‌లు ఓడిపోయింది. ఓపెనర్లు రచిన్, కాన్వే విఫలమవుతున్నారు. కొద్దో గొప్పో రాణించిన రుతురాజ్ గాయం కారణంగా వైదొలగడం చెన్నై మిడిలార్డర్‌ను దెబ్బతీసింది. విజయ్ శంకర్, దీపక్ హుడా,
జడేజా పరుగులు చేయడానికి ఇబ్బంది పడుతున్నారు. ఇక, చివర్లో బ్యాటింగ్‌కు వస్తున్న ధోనీ కేవలం ఫ్యాన్స్‌ను ఉత్సాహ పరిచేందుకే ఆడుతున్నాడు. అటు బౌలింగ్‌లో కూడా చెన్నై జట్టు పరిస్థితి ఏమంత ఆశాజనకంగా లేదు. మరోవైపు లఖ్‌నవూ జట్టుకు ఓపెనర్లు మార్‌క్రమ్, మిచెల్ మార్ష్‌తో పాటు నికోలస్ పూ రన్ కొండంత అండగా నిలుస్తున్నారు. ఈ ముగ్గురిలో ఎవరో ఒకరు రాణించి భారీ స్కోరు అం దిస్తున్నారు. చివర్లో డేవిడ్ మిల్లర్ చెలరేగుతున్నాడు. పంత్ ఫామ్ మాత్రమే ఆ జట్టుకు ఆం దోళ న కలిగిస్తోంది. బౌలింగ్‌లో శార్దూల్ ఠాకూర్, ఆవేశ్ ఖాన్, దిగ్వేష్ రాఠి, రవి బిష్ణోయ్ అదరగొడుతున్నారు.

# ఓయోలో ఇంత మోసం జరుగుతోందా తప్పుడు దారిలో డబ్బులు సంపాదిస్తున్న యాజమాన్యం




ఓయో.. ఈ పేరును ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన పనిలేదు. హొటల్ రూమ్ బుకింగ్ ప్రక్రియను సులభతరం చేసిన ఈ సంస్థకు ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉంది. ఇదిలా ఉంటే తరచూ వార్తల్లో నిలిచే ఓయో ఈసారి రూ. 22 కోట్ల మోసం వ్యవహారంతో వార్తల్లోకి ఎక్కింది. నకిలీ బుకింగ్‌ల పేరుతో ఓయో డబ్బులు సంపాదిస్తున్న ఆరోపణలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే ఓయో యజమాని రితేష్ అగర్వాల్ పై రూ.22 కోట్ల మోసం కేసు నమోదైంది. రాజస్థాన్‌లోని జైపూర్‌లోని కొంతమంది హొటల్ యజమానులు ఓయో మోసం చేశారని ఆరోపించారు. ఓయో తమ హొటళ్లలో నకిలీ బుకింగ్‌లు చేయడం ద్వారా డబ్బు సంపాదించిందని ఆరోపణలు వచ్చాయి. ఓయో తప్పుడు విధానంలో హొటళ్లను బుక్ చేసుకోవడం ద్వారా తన ఆదాయాన్ని పెంచుకుంది, దీని కారణంగా హొటళ్లు తీవ్రంగా నష్టపోయాయని వార్తలు వచ్చాయి. ఈ విషయంపై హొటల్ ఫెడరేషన్ ఆఫ్ రాజస్థాన్ అధ్యక్షుడు హుస్సేన్ ఖాన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇది హొటల్ యజమానులకు పెద్ద సమస్యగా మారిందన్నారు. ఓయో వ్యవస్థాపకుడు రితేష్ అగర్వాల్ పై ఒక హొటల్ నిర్వాహకుడు రూ.22 కోట్ల మోసం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఎఫ్ఐఆర్ కూడా నమోదైంది. జోధ్‌పూర్‌లోని 10 కి పైగా హొటళ్ల యజమానులకు రాష్ట్ర జీఎస్టీ, కేంద్ర జీఎస్టీ నుంచి నోటీసులు అందాయి. ఓయో ద్వారా హొటళ్లను మొదట ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుని, కొంత సమయం తర్వాత రద్దు చేస్తున్నారని హొటల్ యజమానులు ఆరోపించారు. దీనికి జీఎస్టీ వసూలు చేస్తారు, దీనిని హొటల్ యజమానులు చెల్లించాల్సి ఉంటుంది. ఇలా అడ్డదారిలో ఓయో డబ్బులు సంపాదిస్తోందని ఆరోపణలు వచ్చాయి. ప్రస్తుతం ఇందుకు సంబంధించి విచారణ జరుగుతోంది.

# ఫ్యాన్లు, ఏసీలు వాడితే.. ఎన్ని యూనిట్లు ఖర్చవుతుంది ఎంత బిల్లు వస్తుంది



ఫ్యాన్, ఏసీ లేదా ఇతర ఇతర ఎలక్ట్రానిక్ వస్తువు ఏదైనా మీరు వాడే పవర్ రేటింగ్ వాట్స్ మీదే ఆధారపడి ఉంటుంది. దానికి అనుగుణంగానే కరెంటు ఖర్చు మారుతుంది. ఉదాహరణకు, మీరు వాడే ఫ్యాన్ పవర్ రేటింగ్ 7మధ్యలో ఉందనుకుందాం. దానికి అనుగుణంగానే బిల్లులు ఉంటాయి. ఈ రోజుల్లో అందరూ హైస్పీడ్ ఫ్యాన్స్ కొంటున్నారు. వాటి వాట్స్ 100 వరకు ఉంటాయి. ఫ్యాన్ పవర్ రేటింగ్ యితే, 100 ఫ్యాన్ గంటకు కరెంటు ఖర్చు చేస్తుంది. అంటే, ఒక కిలోవాట్–గంట 1000 వాట్స్ కి సమానం. ఇప్పుడు ఫ్యాన్ 10 గంటలు నడిస్తే ఒక యూనిట్ కరెంటు ఖర్చవుతుంది. గంటకు 100 ఫ్యాన్ = 0.1 యూనిట్లు, ఇలా 24 గంటలకు = 0.1 లి 24 = 2.4 యూనిట్లు ఖర్చవుతుంది. ఈ లెక్కన ఒక ఫ్యాన్ తో నెలకు 72 యూనిట్ల వరకు కరెంటు ఖర్చవ్వచ్చు. ఇంట్లో ఏసీ విషయానికి వస్తే, పవర్ రేటింగ్ వరకు ఉంటుంది. ఏసీ సాధారణంగా వద్ద స్టార్ట్ అవుతుంది. సాధారణంగా వాడే ఏసీలు కరెంటు వాడుకుంటాయి సందర్భాల్లో ఏసీ మోడల్, సామర్థ్యంపై ఆధారపడి వాడకం మారుతుంది. ఏసీ కరెంటు వాడకం: ఏసీ గంటకు 1.5 యూనిట్లు ఖర్చు చేస్తుంది. ఇలా 24 గంటలకు = 1.5 లి 24 = 36 యూనిట్ల వరకు ఖర్చవుతుంది. ఇంతసేపు యూనిట్ల లెక్క తెలుసుకున్నారు, ఇప్పుడు ఈ యూనిట్లకు కరెంటు బిల్లు ఎంత వస్తుందో తెలుసుకుందాం. యూనిట్ ధర ప్రాంతాన్ని బట్టి మారుతుంది. పట్టణాల్లో ఒకలా, గ్రామాల్లో ఒకలా యూనిట్ ధర ఉంటుంది. ఉదాహరణకు, ఒక యూనిట్ ధర రూ.5 అయితే, ఫ్యాన్ ఒక రోజు అంటే 24 గంటలు నడిస్తే 2.4 యూనిట్లు, దీని ఖర్చు రూ.12. ఏసీ ఒక రోజుకు 36 యూనిట్లు నడిస్తే రూ.180 వరకు ఖర్చవుతుంది. ఈ లెక్కన ఏసీ, ఫ్యాన్ హైస్పీడ్‌లో వాడితే రోజుకు రూ.192 వరకు ఖర్చవ్వచ్చు. ఇప్పుడు మీకు ఒక అవగాహన వచ్చి ఉంటుంది. దీనికనుగుణంగా ఎలా పొదుపుగా వాడుకోవాలో మీ చేతుల్లోనే ఉంటుంది.

# ఇన్వెస్ట్ చేస్తున్నారా, లోన్ తీసుకుంటున్నారా.. కొత్త వడ్డీ రేట్లు చూశారా



ఇటీవల భారత రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించిన తర్వాత, దేశంలోని కీలక బ్యాంకులు తమ వడ్డీ రేట్లను పునఃసమీక్షించాయి. దీంతోపాటు బ్యాంకింగ్ రంగంలో మరిన్ని మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలో ప్రధాన బ్యాంకులైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటివి ఇప్పటికే తమ డిపాజిట్, లోన్ సంబంధిత వడ్డీ రేట్లను సవరించాయి. ఈ పరిణామాలు మీ పొదుపులు, పెట్టుబడులు లేదా లోన్లపై ఎలా ప్రభావం చూపిస్తాయి అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం. దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ బ్యాంక్ అయిన బ్యాంక్ తన సేవింగ్ ఖాతా వడ్డీ రేటును తగ్గించింది. ఈ క్రమంలో రూ. 50 లక్షల లోపు నిల్వలకు: వడ్డీ రేటు 3% నుంచి 2.75%కి తగ్గింది. రూ. 50 లక్షలకంటే ఎక్కువ నిల్వలకు: వడ్డీ రేటు 3.5% నుంచి 3.25%గా ఉంది. ఇది కస్టమర్లకు చాలా ముఖ్యమైన మార్పు. ఎందుకంటే గత 14 సంవత్సరాలలో సేవింగ్ ఖాతా వడ్డీ మార్పు జరగలేదు.

## చిరంజీవి బెడ్ రూమ్ లో ఆ హీరోయిన్ ఫోటో ఉదయం లేవగానే మెగాస్టార్ చూసే ముఖం ఎవరిదో తెలుసా




మెగాస్టార్ చిరంజీవి.. అతను కనిపిస్తే ప్రభంజనం.. స్క్రీన్ పై మెరిస్తే అరాచకం, ఆయన డ్యాన్సులు చేస్తుంటే, డైలాగులు చెప్తుంటే ఫ్యాన్స్ లో ఉప్పొంగే ఆనందం.. ఇలా ఒక్కటేమిటి ఆయన ఏం చేసినా అభిమానులకు పండగే. ఓ సాధారణ వ్యక్తిగా ప్రారంభం అయిన ఆయన జర్నీ.. 40 ఏళ్లుగా ఎన్నో విజయాలను అందించి.. కోట్ల మంది అభిమానుల గుండెల్లో నిలిచిపోయారు మెగాస్టార్ చిరంజీవి. తెలుగు సినిమా అంటే చిరంజీవి.. చిరంజీవి అంటేనే తెలుగు సినిమా అనేలా బ్రాండ్ క్రియేట్ చేశారు. మరి ఇంత పెద్ద హీరోకు ఇష్టమైన హీరోయిన్ ఎవరు? ఎంతలా అంటే చిరంజీవి బెడ్ రూమ్ లో కూడా ఆ హీరోయిన్ ఫోటో పెట్టుకున్నాడంటే.. ఆమె అంటే ఆయనకు ఎంత ఇష్టమూ ఇట్టే అర్థం అవుతుంది. మరి ఆ హీరోయిన్ ఎవరు?మెగాస్టార్ చిరంజీవి.. తన టాలెంట్, డాన్స్ మూమెంట్స్, నటనతో కోట్లాది హృదయాల్లో చోటు సంపాదించుకున్నారు. ఎలాంటి సపోర్ట్ లేకుండా ఇండస్ట్రీలో ఎదగడంతో పాటు సినిమానే ప్రపంచంగా ఇండస్ట్రీకు వచ్చే యువతకు ఆయన స్ఫూర్తిగా నిలిచారు. అయితే చిరంజీవికి న్యూస్ చేసింది.

# బిగ్ బాస్ హోస్ట్ గా నాగార్జున ఫెయిల్, రానా అయితే బెస్ట్.. సోనియా ఆకుల స్టేట్‌మెంట్



బిగ్ బాస్ తెలుగు 8లో సందడి చేసింది సోనియా ఆకుల. ఆమె ప్రారంభంలో మూడు నాలుగు వారాలపాటు ఉంది. అటు పృథ్వీరాజ్, ఇటు నిఖిల్‌తో పులిహోర కలిపింది. ఆ ఇద్దరిని తన చుట్టూ తిప్పుకుంది. వీరి ట్రయాంగిల్ కెమిస్ట్రీ ఇంట్రెస్టింగ్‌గా అనిపించినా, అది ఆడియెన్స్ కి ఎక్కలేదు. కంటెంట్ ఇవ్వడంలో ఫెయిల్ అయ్యారు. ఈ క్రమంలో సోనియా ఆకుల బాగా బ్యాడ్ అయ్యింది. ఆమె గేమ్స్ ఆడకుండా ఈ ఇద్దరిని పక్కన కూర్చొని కబుర్లు చెబుతుందనే విమర్శలు వచ్చాయి. అందుకే త్వరగానే ఎలిమినేట్ అయ్యింది. తాజాగా ఆమె బిగ్ బాస్ హోస్ట్ నాగార్జునపై సంచలన వ్యాఖ్యలు చేసింది. నాగ్ హోస్ట్ గా ఉంటే తాను బిగ్ బాస్ షోలోకి వెళ్లను అని తెలిపింది. నాగార్జున హోస్ట్ అయితే నేను బిగ్ బాస్‌కి వెళ్లను. నాగ్ సార్ సాఫ్ట్ పర్సన్. సెన్సిటివ్ విషయాలను అడ్రెస్ చేయాలన్నప్పుడు వాటిని సరైన విధంగా ఆయన డీల్ చేయలేదనిపిస్తుంది. మొన్న సీజన్‌లో చూస్తే గౌతమ్‌ని షటప్ అంటాడు. అక్కడ అంత పెద్ద తప్పేం చేయలేదు గౌతమ్. ఇన్నేళ్లుగా ఆయన బిగ్ బాస్ హోస్ట్ గా ఉన్నారు.కనీసం ఏం జరిగిందనేది ఆలోచించి, రీ ఫ్రెష్ చేసుకుని, అనలైజ్ చేసే టైమ్ తీసుకోవడం లేదనిపిస్తుంది. కానీ రానా.. మనం ఏదైనా చెబితే ఏం జరిగిందనేది వెనక్కి వెళ్లి ఆలోచించి చెబుతాడనేది ఆశిస్తున్నా. రానా మీద ఆ హోప్ ఉంది. ఆయన నాలెజ్జ్ ఋల్ పర్సన్ అనిపిస్తారంటూ షాకిచ్చింది సోనియా ఆకుల. సోనియా చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతుంది. ఆమె ఉద్దేశ్యంలో బిగ్ బాస్ హోస్ట్ గా నాగార్జున ఫెయిల్ అయ్యాడని, రానా అయితే బాగా చేస్తాడని చెబుతుంది. రానా టాక్ షోలకు హోస్ట్ గా చేశాడు. ఇలాంటి షోస్ చేస్తాడా ? అనేది డౌట్. అయితే నాగార్జున విషయంలో పూర్తిగా నెగటివిటీ లేదు. కొంత మంది వరకే ఇలాంటి విమర్శలు చేస్తున్నారు. కాబట్టి బిగ్ బాస్ నిర్వాహకులు దీన్ని ఎలా తీసుకుంటారో చూడాలి. అయితే తెలుస్తున్న సమాచారం మేరకు నాగార్జునని హోస్ట్ గా మార్చే ప్రసక్తే లేదని, 9వ సీజన్, పదో సీజన్ వరకు ఆయనే హోస్ట్ అని, అది అగ్రిమెంట్ అని సమాచారం.

# సుమన్ షూటింగ్‌లకు వచ్చేవాడు కాదు, డబ్బుల కోసమే ఒప్పుకున్నాడు.. బ్లూ ఫిల్మ్ కేసు తర్వాత అలా చేశాడా



హీరో సుమన్.. సూపర్ స్టార్‌గా వెలగాల్సిన నటుడు. కానీ ఇప్పుడు క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా సినిమాలు చేస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి రేంజ్‌లో రాణించాల్సిన ఆయన చిన్న చిన్న సినిమాలు చేయాల్సిన పరిస్థితి. దీనికి అంతటికి కారణం ఆయన జీవితంలో జరిగిన ఒక దారుణమైన సంఘటన. బ్లూ ఫిల్మ్ ఆరోపణల కేసులో ఆయన అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ఇదే సుమన్ కెరీర్‌ని డౌన్ చేసింది. ఆయన లైఫ్‌ని, కెరీర్‌ని తలక్రిందులు చేసింది. సుమన్ ఒకప్పుడు మాస్ హీరోగా ఎదిగారు. చిరంజీవికి పోటీగా మూవీస్ చేశారు. కమర్షియల్‌గానూ విజయాలు అందుకున్నారు. అందం ఆయనకు స్పెషల్ ఎట్రాక్షన్. అదే ఆయన్ని తిరుగులేని స్టార్‌ని చేసింది.కానీ అదే సమయంలో కేసులో ఇరుక్కోవడంతో ఏడాదిపాటు సినిమాలకు దూరమయ్యారు సుమన్. పైగా కేసు పెద్దది కావడంతో ఆయన ఇమేజ్‌ని డ్యామేజ్ చేసింది. ఆ కేసు నుంచి క్లీన్ చీట్‌తో బయటకు వచ్చినా అప్పటికే కెరీర్ పరంగా జరగాల్సిన నష్టం జరిగింది. మునుపటి ఊపు లేదు, సినిమాలు లేవు, థియేటర్లలో ఆదరణ దక్కలేదు. సుమారు ఏడాదిపాటు జైల్లో ఉన్న సుమన్ ఆ తర్వాత బయటకు వచ్చారు. మళ్లీ సినిమాలు చేశారు. అయితే ఈ సారి రెట్టింపుగా మూవీస్ చేశారు. డబ్బుల కోసం కథ ఏంటి? దర్శకుడు ఎవరు అనేది చూసుకోలేదు. ఒకేసారి పదికిపైగా సినిమాలకు ఓకే చెప్పారట.ఏక కాలంలో అన్ని సినిమాల షూటింగ్‌లు చేసేందుకు ఓకే చెప్పాడు. కానీ షూటింగ్ కి వచ్చేవారు కాదట. ఒక్కో మూవీకి మూడు నాలుగు రోజులు వస్తే, మళ్లీ ఆయన షూటింగ్‌లకు రావడానికి నెలల తరబడి వెయిట్ చేయాల్సి వచ్చేదట. దీంతో సినిమాలు డిలే అయి నిర్మాతలు బాగా నష్టపోవాల్సి వచ్చిందట. తాజాగా ఈ విషయాలను దర్శక,నిర్మాత మల్లిడి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. సుమన్ హీరోగా ఆయన ఓ మూవీని తీశారు. దీనికి సత్యమూర్తి దర్శకుడు. సినిమా ప్రారంభమైన వారం పది రోజులకు సుమన్ కేసులో ఇరుక్కున్నాడు, జైలుకి వెళ్లాడు. బయటకు రావడానికి ఏడాది పట్టింది.

# "పోకిరి" హిట్టవుతుందని పూరీ నమ్మలేదట.. ఫస్ట్ రష్ చూసి హీరో కృష్ణ అన్నమాటతో

పోకిరి హిట్ అవుతుందని కృష్ణ చెప్పగానే.. మీ అబ్బాయి హీరో కాబట్టి అలా చెబుతున్నారా అని పూరి అడిగారాంట. అలాంటిది ఏమీ లేదు.. సినిమాలో కొత్తదనం కనిపిస్తుంది.. ఫోకస్ చేసి తీస్తే ఇండస్ట్రీ హిట్ అని కృష్ణ ధైర్యాన్ని ఇచ్చారంట. నిజమే కదా.. 350 సినిమాలకు పైగా నటించి, నిర్మాత, దర్శకుడి ఇలా అనే కోణాల్లో సినిమా చూసిన వ్యక్తికి ఆ మాత్రం అర్థంకాదా. అయితే... ప్రయత్నం అందరూ ఒకేలా చేస్తారు, కానీ తీసుకునే జాగ్రత్తలు సినిమాని ముందుకి తీసుకెళతాయి అన్న సూక్తి పోకిరి పనికొస్తుందట. పోకిరికి ముందు తర్వాత అనేలా తెలుగు సినిమాని పూర్తిగా మార్చేశాడు పూరీ జగన్నాథ్. అప్పటి వరకు మూస సినిమాలకన్నా పోకిరి చాలా భిన్నంగా ఉంది.



ఇంగ్లీష్ సినిమాలలా పోకిరిలోని సీన్లు చాలా ఫాస్ట్‌గా నడుస్తుంటాయి. ఇది ఆడియన్స్‌ని కట్టిపడేసింది. దీంతోపాటు సినిమా నిడివి తక్కువే.. అంతేకాకుండా పాటలు కూడా సందర్భానికి తగట్టుగానే ఉండేవి. బలవంతంగా చొప్పించినవి లేవు. ఒక్కడు తరువాత ఫుల్ మాస్ సినిమా మహేష్‌కి ఇదే కావడం మరో ప్రాధాన్యం ఇచ్చింది.అతడు సినిమాకే మహేష్‌కు మంచి నటుడిగా గుర్తింపురాగా.. పోకిరి సినిమాతో మరో పది మార్కులు దక్కాయి. పోకిరీ స్టోరీ విషయానికి వస్తే.. ప్రియురాలు వదిలేసినా అండర్ కవర్ కాప్ గానే హీరో ఉంటాడు.. ఎక్కడా డ్రామా కనిపించదు. ఇక అలీ, బ్రహ్మానందం, ప్రకాష్ రాజ్, నాజర్, మాస్టర్ భరత్, షాయాజీ షిండే, సుబ్బరాజు ఇలా ప్రతీ పాత్రని ఒక్కొక్కటి పరిచయం చేసుకుంటూ సినిమా వెళుతుంది. లాజిక్ మిస్ అయిన సీన్ ఒక్కటి కూడా ఉండదు.

## శ్రీదేవి ని ప్రేమించిన ముగ్గురు స్టార్ హీరోలు, అతిలోక సుందరిని రహస్యంగా పెళ్లి చేసుకున్న హీరో ఎవరు

అందాలతార, అతిలోక సుందరి శ్రీదేవి. 54 ఏళ్ళ వయస్సులో అనుకోని అనుమానాస్పద పరిస్థితుల్లో ఆమె మరణించింది. తెలుగు,తమిళ,హిందీ భాషల్లో స్టార్ హీరోయిన్ గా వెలుగు వెలిగింది శ్రీదేవి. ఆమె ఆమెను అభిమానించేవారు కోట్లలో ఉన్నారు. సెలబ్రిటీ హీరోలు కూడా శ్రీదేవి అంటే ఎంతో ఇష్టపడేవారు. కొంత మంది హీరోలు ఆమెను ప్రేమించి పెళ్ళి చేసుకోవాలని ప్రయత్నాలు కూడా చేశారట.బాలీవుడ్ కు రాకముందు శ్రీదేవి జితేంద్రకు అభిమాని. కానీ, శ్రీదేవి బాలీవుడ్‌కు వచ్చి సూపర్‌స్టార్‌గా మారగానే జితేంద్ర నటి శ్రీదేవికి అభిమాని అయ్యాడు. ఆమె చుట్టూ తిరగడం మొదలుపెట్టాడు. కాని ఈ విషయం జితేంద్ర ఇంట్లో తెలియడంతో ఆ బంధానికి బ్రేక్ పడిందట. ఇక శ్రీదేవిని ప్రేమించిన హీరోల లిస్ట్ లో మిథున్ చక్రవర్తి కూడా ఉన్నారు. ఆ కాలంలో బాలీవుడ్‌లో బాగా వెలిగిపో తున్న నటుడు. డ్యాన్స్, నటన రెండింట 'లోనూ సూపర్ అనిపించు కున్నాడు నటు డు మిథున్ చక్రవర్తి. ఇక శ్రీదేవి అందానికి మనసు పారేసుకున్నాడు ఈ స్టార్ హీరో. నటి శ్రీదేవిని పెళ్లి చేసుకో వడానికి నటుడు మిథున్ చక్రవర్తి చాలా ప్రయత్నించాడు.నటి శ్రీదేవికి కూడా మిథున్ చక్రవర్తి అంటే ఇష్టమే అని అప్పట్లో టాక్ గట్టిగా వినిపించింది. మరో వాదన ఏంటంటే.. శ్రీదేవి, నటుడు మిథున్ చక్రవర్తి ఇద్దరూ రహస్యంగా పెళ్లి కూడా చేసుకున్నారని టాక్. కొన్నాళ్ళకు వీరి మధ్య మనస్పర్థలు వచ్చాయని, తరువాత సీక్రేట్ గానే వీరు విడిపోయారని అంటుంటారు. ఇక శ్రీదేవిని ప్రేమించాడన్న రూమర్లు వచ్చిన మరో హీరో సూపర్ పుకార్లు వచ్చాయి.



## నిర్మాతను మోసం చేసిన నితిన్.. వెలుగులోకి వచ్చిన సంచలన విషయాలు



టాలీవుడ్ యంగ్ హీరోల్లో నితిన్ కూడా ఒకరు. కెరీర్ స్టార్టింగ్ నుంచి వరుస సినిమాలు చేస్తూ తన క్రేజ్‌ను పెంచుకు ంటున్నాడు నితిన్. అయితే నితిన్‌కు రావా ల్సిన పేరు ఇంకా రాలేదని అభిప్రాయం అందరిలోనూ ఉంది. ఒక హిట్ పడితే నాలుగు ఫ్లాపులు అన్నట్టుగా సాగుతోంది నితిన్ కెరీర్. జయం సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన నితిన్ తొలి సినిమాతోనే సూపర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఆ వెంటనే దిల్ సినిమాతో ఇండస్ట్రీని షేక్ చేశాడు.

## పెళ్లికి ముందే ఇద్దరు పిల్లలకు తల్లి అయిన శ్రీలీల.. నెటిజన్లు కామెంట్ల వర్షం



డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల ప్రస్తుతం చేతినిండా సినిమాలతో దూసుకెళ్తోంది. పెళ్లి సందడి సినిమాతో చిత్రసీమకు పరిచయమై ఓవర్ నైట్ స్టార్ గా మారిపోయింది. ఆ తర్వాత అందరూ అగ్రహీరోలతోనూ ఆడిపాడింది ఈ భామ. ఇక ఆమె డ్యాన్స్ కు సెపరేట్ ఫ్యాన్స్ ఉన్నారు. అందుకే ఈ మిల్క్ బ్యూటీని డ్యాన్సింగ్ క్వీన్ అని ముద్దుగా పిలుస్తుంటారు ఫ్యాన్స్.అటు గుంటూరు కారంలో కుర్చీ మడతపెట్టినా.. ఇటు పుష్ప 2లో దెబ్బలు పడతాయి అన్న అది డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీలకే సాధ్యం.

## నాని హీరోగా, శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా, శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందిన హిట్ 3



ట్రైలర్ సోమవారం విడుదలైంది. ఇది ఆద్యంతం ఆకట్టుకుంటుంది. అదే సమయంలో ట్రైలర్‌లో కొన్ని ఆసక్తికర విషయాలున్నాయి. అదే సమయంలో కొన్ని సస్పెన్స్ క్రియేట్ చేసే ఎలిమెంట్లు ఉన్నాయి.ట్రైలర్ చాలా బోల్డ్ గా, అత్యంత హింసాత్మకంగా ఉంది. ఇందులో నాని అర్జున్ సర్కార్‌గా నటించారు. ఆయన జనాల మధ్యన ఉంటే అర్జున్‌గా, క్రిమినల్స్ మధ్యన ఉంటే సర్కార్‌గా కనిపిస్తాడట. ఐపీఎస్ అయిన అర్జున్ సర్కార్ జమ్ము కాశ్మీర్‌లో పనిచేశాడు. ట్రాన్ఫర్ మీద తెలుగు స్టేట్స్ కి వస్తాడు.ఇక్కడ క్రైమ్ రేటు పెరిగిన నేపథ్యంలో డీల్ చేయడానికి అర్జున్ బెస్ట్ ఛాయిస్ అని డిపార్ట్ మెంట్ భావిస్తుంది. రాష్ట్రంలో చిన్న పిల్లల కిడ్నాప్‌లు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో దాన్ని కట్టడి చేసే బాధ్యత అర్జున్‌కి అప్పగిస్తుంది పోలీస్ శాఖ. ఒక చిన్నారి కిడ్నాప్ అవుతుంది. అంతటి చిన్న పిల్లని కిడ్నాప్ చేసి ఏం చేస్తారని ఒక మహిళ పోలీస్ స్టేషన్‌కి వచ్చి ఆవేదన వ్యక్తం చేస్తుంది. %-%క్రిమినల్స్ పోలీస్ సెల్‌లో అయినా ఉండాలి, లేదంటే ఆరు ఫీట్ల భూమిలో నైనా ఉండాలని బలంగా కోరుకునే వ్యక్తి అర్జున్. బిహేవియల్ కరెక్షన్ కాని ఏ క్రిమినల్ కూడా సమాజంలో తిరగడానికి లేదని చెబుతాడు.

పాప కిడ్నాప్ అయ్యిందని ఒక మహిళ చెబుతుంది. క్రిమినల్ పోలికలు చెబుతుంది. ఇంతలో ఆపదలో ఉన్నవారిని కాపాడటానికి యోధుడు ప్రవేశిస్తాడనే శ్లోకాలు వినిపిస్తాయి. ఆ టైమ్‌లోనే నాని ఎంట్రీ ఇస్తాడు. ఒక్క ప్రాణం కాపాడటానికి ఎన్ని రాత్రులు కష్టపడతాడో ఆయనకు మాత్రమే తెలుస్తుందనే శ్లోకం వినిపిస్తుంది. ఇక వరుసగా నాని అర్జున్ సర్కార్‌గా క్రిమినల్స్ పై విరుచుకుపడుతుంటాడు. మరోవైపు హీరోయిన్ శ్రీనిధి శెట్టితో లవ్ ట్రాక్ చూపిస్తారు. ఆమె నానికి ఎలివేషన్ ఇస్తుంది. ఆయన గురించి చెప్పే ప్రయత్నం చేస్తుంది.

మనిషి క్రాస్ చేయలేని లైన్ ఒకటి ఉంటుందని, ఈ రోజు రాత్రి ఆ లైన్‌ని క్రాస్ చేయాలని విలన్లకి వాళ్ల పెద్ద హితభోద చెబుతున్నట్టుగా వాయిస్ వస్తుంది. నిగ్రహంతోనే ధర్మ సంస్థాపన వైపు అడుగువేయగలరనే శ్లోకం వినిపిస్తుంది. అమ్మ దగ్గర పెరగలేదు కదా నువ్వు అని హీరోయిన్ అంటే..ఇక్కడ నువ్వు విలన్ అంటుంది.

# ఇంద్రుడి కుమార్తెలే శ్రీలీల, జాన్వీ.. యంగ్ హీరో కామెంట్స్.. ఏ ఉద్దేశంతో అన్నాడో



అల్లు అరవింద్ ఆహా ఓటీటీ ఫ్లాట్‌ఫాం గురించి అందరికీ తెలిసిందే. ఇక ఆహా ఓటీటీలో హీరో నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. సీజన్-4 అన్‌స్టాపబుల్ సీజన్‌లో హీరో నవీన్ పొలిశెట్టి, హీరోయిన్ శ్రీలీల పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమం జరిగి చాలా రోజులు అవుతున్నా.. ఇప్పటికీ రీల్స్ రూపంలో సామాజిక మాధ్యమాల్లో నవీన్, శ్రీలీల మాట్లాడిన మాటలు, నవీన్ పొలిశెట్టి వ్యాఖ్యలు చక్కర్లు కొడుతున్నాయి. నవీన్ పొలిశెట్టి యువ హీరోల్లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. నవీన్ మాట్లాడే విధానం, సెన్సాఫ్ హ్యూమర్ ప్రేక్షకులకు తెగ నచ్చేస్తుంది. బలమైన కథ లేకపోయినప్పటికీ కామెడీ చిత్రంగా విడుదలైన జాతిరత్నాలు కేవలం నవీన్ టైమింగ్ కామెడీ, యాక్టింగ్‌తో బంపర్ హిట్ సాధించింది.నవీన్ తెలుగులో విడుదలైన లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ సినిమాలో ఓ చిన్న పాత్రలో కనిపించారు. ఆ తర్వాత పెద్దగా అవకాశాలు రాలేదు. ఇక ముంబయ్ వెళ్లి అక్కడ యాడ్స్, మూవీలకు పనిచేశారు.

## పబ్లిక్ ప్లేస్‌లో దమ్ము కొట్టి దొరికిపోయిన నాగార్జున



హీరో నాగార్జున గురించి ఇండస్ట్రీలో ఎవరినైనా అడిగితే ఆయన నట సామ్రాట్ నాగేశ్వరరావు కుమారుడని, మన్మథుడని, గ్రీకు వీరుడని , అమ్మాయిల కలల రాకుమారడని ఇలా రకరకాలుగా చెబుతుంటారు. అక్కినేని నాగేశ్వరరావు కొడుగ్గా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన నాగార్జున తనకంటూ ప్రత్యేకంగా అభిమానులను సొంతం చేసుకున్నారు. వెండితెర మీదే కాదు.. బుల్లితెరపై కూడా తనకు ఎవరు పోటీ లేరని బిగ్‌బాస్ షోతో మరోసారి నాగార్జున నిరూపిం చుకు న్నారు.హీరోయిన్లందరూ కూడా నాగార్జునతో కలిసి ఒక్క సినిమాలో అయినా నటించాలని కోరుకుంటారు.నాగార్జునకు అమ్మాయిల్లో మంచి ఫాలోయింగ్ ఉన్న సంగతి అందరికి తెలిసిన విషయమే. అమ్మాయిలు ఆయన్ను ముద్దుగా నవ మన్మథుడు అని పిలుచుకుంటారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794